అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 07 ఫిబ్రవరి 2023



ఆలయంలో మంత్రి కుటుంబీకుల ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-అర్వపల్లి



శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దేవాలయంలో సోమవారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ గుంటకండ్ల సునీత, కుమారుడు వేమన్‌రెడ్డి, తండ్రి రామ చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఆలయ చైర్మెన్ చిల్లంచెర్ల విద్యాసాగర్,సర్పంచ్ బైరబోయిన నిత‌రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్,ఆలయ ధర్మకర్త పులిచెర్ల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నందిఅవార్డు అందుకున్న పాలకుర్తి శ్రీకాంత్

నవతెలంగాణ-తిరుమలగిరి

హన్మకొండ జిల్లాలోని ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో సోమవారం నంది అవార్డును తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ అందుకున్నారు.తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమ కవి గాయకులను గుర్తించి, శాలువాతో సత్కరించి నంది అవార్డులను ప్రజా ఉద్యమ గాయకులు విమలక్క, నేర్నాల కిషోర్, దరువు అంజన్న, మద్దెల సందీప్, మానుకోట ప్రసాద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, పాలాటి రాజు, దప్పు బాబు, బిర్రు సురేందర్, వరంగల్ స్వప్నరాము,మంజుల, నాగలక్ష్మి, కవులు, గాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంకెల 'బడ్జెట్'

- కేటాయింపులు ఎక్కువ...ఖర్చు తక్కువ
- సంక్షేమానికి, సేవా రంగానికి ప్రాధాన్యత
- సాగునీటి ప్రాజెక్టులకు అరకొర నిధులు
- విద్యా, వైద్యానికి సరిపోని గ్రాంటు
- ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమేనా..?

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం చివరి బడ్జెట్ అంకెల బడ్జెట్‌గా మారింది. ఎన్నికల సమీపిస్తున్న కొద్ది ఈ బడ్జెట్ ప్రజా రంజకంగా ఉంటుందని ప్రజలు భావించగా ఆశించిన మేరకు బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ బడ్జెట్‌లో అంకెలు తప్ప క్షేత్రస్థాయిలో ఖర్చు చేస్తారో లేదో అనుమానాలు కలిగిస్తు న్నాయి. వ్యవసాయం, విద్యా వైద్య, మౌలిక వసతుల రంగాలకు సరిపోని నిధులు కేటాయించకపోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ప్రధానంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించకపోవడంతో ఆ ప్రాజెక్టులు ఎప్పటికీ పూర్తి కావాలో తెలియని పరిస్థితి నెలకొంది. సంక్షేమం సేవా రంగాలకు అధిక ప్రాధన్యత ఇచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టికి కేంద్రీకరిస్తామని గతంలో కేసీఆర్ ప్రకటించగా దాని అమలులో భాగంగా ప్రాధాన్యత కల్పించారు. గత బడ్జెట్‌లో ఆయా రంగాలకు నిధులు కేటాయింపులు జరిగిన దానికనుగుణంగా నిధులు ఖర్చు చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అవసరానికి అనుగుణంగా నిధులు కేటాయించక పోయిన కేటాయించిన నిధులను ఎంతవరకు ఖర్చు చేస్తారనే ప్రశ్న అందరిలో తలెత్తుతుంది. 90 వేలలోపు అప్పులున్న రైతులకు రుణమాఫీ వర్తించనుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది రైతులకు లబ్ది జరగనుంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంకు నిధులు కేటాయించడం వల్ల ఇప్పుడు నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్లు పేదలకు పంచె అవకాశం కల్పిస్తుంది. స్థలమున్నవారికి మూడు లక్షల ఆర్థిక సాయం కూడా వేలాది మందికి వర్తించనుంది.. ఈ రంగాలకు అనుకున్నంత నిధులు కేటాయించలేదని విమర్శలు ఉన్నాయి. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ప్రభుత్వం ఆ విషయం బడ్జెట్‌లో ప్రసాదించలేదు. వీరికి నిరాశే మిగిలింది. అదేవిధంగా అంగన్‌వాడీ ఆశ వర్కర్లకు జీతభత్యాలు పెంచుతారు అనుకుంటే వాటి ప్రస్తావన చేయకపోవడంతో వారికి నిరాశ మిగిలింది.



ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమేనా...?

ఉమ్మడి నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తుంది. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలోని ప్రధానమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ ప్రాజెక్టు ఈ ఏడాది ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. 4 వేల మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు కూడా విద్యుత్ అందించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విద్యుత్ సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. దీనికిగాను ఏడాదిలోనే పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. నల్లగొండలో ఐటీ టవర్ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఐటీ టవర్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు జిల్లా అభివృద్ధి కానుంది. యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయడం వలన వాటి సమీప పట్టణాలు కూడా మరింత అభివృద్ధి జరిగే అవకాశం కనిపిస్తుంది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు అన్నిటిని పూర్తిచేయలు ఖర్చు చేస్తే ఉమ్మడి జిల్లా అభివృద్ధి అవకాశం ఉంది. కానీ గతంతో పరిగణిస్తే నిధుల ఖర్చుల విషయంపై అనుమానాలు కలుగుతున్నాయని విశేషకులు అభిప్రాయపడుతున్నారు.

కేటాయించిన నిధుల కంటే ఖర్చు తక్కువ చేస్తున్నారు
బడ్జెట్ పై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



రాష్ట్ర బడ్జెట్లో ఈ ఎనిమిది సంవత్సరాలలో కేటాయించిన దానికన్నా ఖర్చులు తక్కువగా చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్‌ను పరిశీలిస్తే అంకెల్లో ఎక్కువ ఉన్నప్పటికీ ఖర్చు కూడా అదే స్థాయిలో ఉండటం లేదన్నారు. సంక్షేమ, సేవారంగాలకు బడ్జెట్ పరిమాణం పెరిగినంతగా కేటాయింపులు చేయలేదన్నారు. నల్లగొండ జిల్లా నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఈ రకంగా నిధుల కేటాయింపు చేస్తే ఎప్పటికీ పూర్తవుతుందని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీకి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి ఎక్కువ నిధులు కేటాయించి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు ఏ రకంగా చర్యలు తీసుకుంటారో బడ్జెట్‌లో పేర్కొనలేదని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న ఏకకాలంలో ప్రకటించిన లక్ష రూపాయల రైతు రుణమాఫీకి నిధులు సరిపోవని, వేల సంఖ్యలో డబల్ బెడ్ రూమ్ దరఖాస్తులు వస్తున్న నియోజకవర్గానికి 2వేల మందికి 3 లక్షల రూపాయలు ఇస్తామంటే ఏ రకంగా సరిపోతాయని పేర్కొన్నారు. బడ్జెట్‌లో రాకపోకను పరిశీలిస్తే చాలా వ్యత్యాసం ఉందన్నారు. రాష్ట్ర పన్నుల వాటా కేంద్రం పూర్తిగా తగ్గించిందని విమర్శించారు. కేంద్రం నుంచే రాష్ట్రాలకు వచ్చే నిధులను వచ్చే విధంగా అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) సూచిస్తుందని తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులకు మొండి చేయి
సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు, నిరుద్యోగ భృతికి సరైన నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. సోమవారం రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణ వెల్లం ప్రాజెక్టు, ఎస్ఎల్‌బీసీ డిండి ఎత్తిపోతల పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించకుండా జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతికి కూడా నిధులు కేటాయించక పోవడం దారుణమని తెలిపారు. సొంతం స్థలం ఉన్న వారికీ ఇంటి నిర్మాణం కోసం బడ్జెట్‌లో లబ్ధిదారులకు మూడు లక్షలకు బదులు ఐదు లక్షలు కేటాయిస్తే ఉపయోగముండేదన్నారు. రైతులకు వ్యవసాయ యాంత్రిక రణకు బడ్జెట్‌లో ఊసే లేదని విమర్శించారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు




రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజాసంక్షేమాన్ని విస్మరించారు.బడ్జెట్ కేవలం అంకెల గారడి తప్ప పేద ,మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు.పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి కేటాయింపులు తగిన విధంగాలేవు.పేదల ఇంటి నిర్మాణానికి సరైన కేటాయింపులు లేకపోవడం బాధాకరం. పేదల విద్య ,వైద్యం ,ఉపాధి, సంక్షేమ రంగాలను ఈ బడ్జెట్ కేటాయింపు తగిన విధంగా లేదు.దళిత, గిరిజనులకు ఇస్తామ న్న మూడు ఎకరాల భూమి ,దళిత బంధు, పింఛన్లు, నూతన రేషన్‌కార్డులు, ప్రజా పంపిణీ వంటి వాటికి బడ్జెట్ లో ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరం.ఉపాధి హామీకి నిధులు ఆశించిన స్థాయిలో పెంపులేదు.ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాల పెంపు ప్రస్తావన లేదు.ధరల తగ్గింపునకు తీసుకుం టున్న చర్యల ప్రస్తావని లేదు.

ఏకకాలంలో రుణమాఫీకి నిధులు పెంచాలి
సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి



2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.26,831 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ వ్యయ వాల్యూమ్ -2లో వ్యవసాయానికి రూ.20,890 కోట్లు మాత్రమే కేటాయించబడ్డాయి.రైతుల రుణ మాఫీకి రూ.6,385 కోట్లు కేటాయించారు. లక్ష రూపాయలలోపు రుణాలు మాఫీ చేస్తామని 2018 ఎన్నికల్లో హామి ఇచ్చారని కానీ ఈ నిధులతో రైతుల రుణాలు మాఫీ కావన్నారు. ఇప్పటికే అనేక జిల్లాల్లో రైతులు డిఫాల్టర్లుగా మారారు.ఏకకాలంలో రుణమాఫీ నిధులు పెంచాలి.రైతుబంధుకు రూ.15,075 కోట్లు, రైతుబీమాకు రూ.1,589 కోట్లు కేటాయింపు చూపారు.ఈ 3 పద్దుల మొత్తం రూ. 23,049 కోట్లకు చేరుకుంది.ఇక మిగిలింది రూ.3,332 కోట్లు మాత్రమే.బడ్జెట్‌లో పరిశోధనలకు గాని, ప్రకృతివైపరీత్యాల పరిహారం చెల్లింపుకుగాని, హార్టికల్చర్ అభివృద్ధికిగాని పెద్దగా కేటాయింపులు లేవు.ఆయిల్ ఫామ్ తోటల పెంపునకు అధిక ప్రాధాన్యత ఇచ్చి లక్షల ఎకరాలలో వేయిస్తామని, రైతులకు 50 శాతం నుండి 90 శాతం రాయితీ ఇస్తామని ప్రకటన చేసి దానికి తగిన నిధులు కేటాయించలేదు.ఈసంవత్సరం రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణం 171.20 లక్షల కాగా, వాస్తవంగా సాగైంది 194.86 లక్షల ఎకరాలు కాగా ఇందులో 82 శాతం సన్నచిన్నకారు రైతులు ఉన్నారు.రైతుబంధు, రైతుబీమా మినహాయిస్తే మిగిలిన అంశాలకు కేటాయింపులులేవు.రైతు బీమాను 18-59 నుండి 18-70 సంవత్సరాలకు వరకు పెంచాలని రైతు సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేశాయి. కౌలు రైతులకు ఏ పథకం ప్రకటించలేదు.అటవీశాఖ నిర్లిప్తంగా ఉంది.మార్కెట్ జోక్యం పథకానికి, తక్కువ ధరలకు అమ్మినప్పుడు రైతులకు బోనస్ చెల్లించడంపై కేటాయింపులు లేవు.కల్తీ, నాణ్యతలేని విత్తనాల వలన ఏటా 4, 5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయయి.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి.పంటల బీమాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలి.

రాష్ట్ర బడ్జెట్ యువతను నిరాశపరిచింది
అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే.షరీఫ్



తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నో ఆకాంక్షలతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిలిందని, ఈ బడ్జెట్ నిరాశజనక బడ్జెట్. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మునుపొందాలో నిరుద్యోగులకు ఉపాధి పొందేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేశారు. కానీ 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆ వాగ్దాన హామీ అమలుకు నోచుకోలేదని, నేడు ప్రకటించిన బడ్జెట్లో యువతకు ఎండమావేనని ఉద్ఘాటించారు.

రాష్ట్ర బడ్జెట్‌లో చేనేతకు నిరాశే
చేనేత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా- కార్యదర్శి గుండు వెంకటనర్సు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చేనేత పూర్తి నిరాశే మిగిలింది.చేనేత రుణమాఫీ చేశామని ప్రకటించి దాన్ని కేవలం మునుగోడు ఎన్నికల్లో ఆ నియోజకవర్గంలో తప్ప ఎక్కడా. అమలు చేయలేదు.ప్రభుత్వం ప్రకటించిన చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా, లాంటి పథకాలు నిధుల కొరత మూలంగా సక్రమంగా అమలు కావడంలేదు.ఈబడ్జెట్‌లో కూడా నేత కార్మికులకు నిరాశే మిగిలింది.

రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు ఎక్కువ...ఖర్చు పెట్టేది తక్కువ..
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



2023-24న ఏడాదికి రూ.2,90,296 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో వడ్డీ మాఫీ కింద రూ.22,407 కోట్లు, అప్పు చెల్లింపుల కింద రూ.28,480 కోట్లు చెల్లింపులు ఉన్నాయి. ఈ చెల్లింపులు మొత్తం బడ్జెట్‌లో 18శాతానికి పైగా ఉన్నాయి. గృహ నిర్మాణానికి కేటాయించినట్లు ప్రకటించిన రూ.12వేల కోట్లు బడ్జెట్‌లో చూపలేదు. విడిగా కార్పొరేషన్ ద్వారా తెచ్చిన రుణాల ద్వారా నిర్మాణాలు చేస్తామని బడ్జెట్ తర్వాత ఆర్థిక మంత్రి వివరణ ఇచ్చారు. బడ్జెట్‌లో చూపిన అప్పులు 2024 మార్చి నాటికి రూ.3,57,059 కోట్లుగా (రాష్ట్ర స్థూల ఆదాయంలో 23.8శాతం) చూపారు. వాస్తవానికి కార్పొరేట్ అప్పులతో సహా లెక్కవేస్తే రాష్ట్ర అప్పులు రూ.4.5 కోట్లకు చేరుకుంటాయి. రాష్ట్ర వృద్ధిరేటు 7.8శాతంగా ప్రకటించారు. గత ఏడేళ్ళ సగటు వృద్ధిరేటు 12.6శాతంగా ఉన్నది. తలసరి ఆదాయం జాతీయ ఆదాయం కన్నా 86శాతం ఎక్కువ ఉన్నట్లు 2022-23లో రూ.3,17,115 లు ఉన్నట్లు ప్రకటించారు. ఒకవైపున తలసరి ఆదాయం పెరుగుతుండగా, మరోవైపున రాష్ట్రంలో దరిద్రుల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. 37శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

అక్షరాస్యత అనేది అత్యంత కీలకం..విద్యారంగానికి రూ.19వేల కోట్లు మాత్రమే కేటాయించారు. కేరళ, బెంగాల్, త్రిపురలో వామపక్ష ప్రభుత్వాలు పరిపాలన ప్రారంభించిన ఐదేళ్లలోనే 90శాతం అక్షరాస్యతను సాధించారు. ఆరోగ్య రంగానికి రూ.11,525 కోట్లు చూపినప్పటికీ అనేక మంది నేటికీ ఆరోగ్యానికి దూరంగానే ఉన్నారు. ముఖ్యంగా దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు కరోనా అనంతరం నేటికీ ఆరోగ్యవసతికి నోచుకోలేదు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలకు అనుబంధంగా దవాఖానాలు ఏర్పాటు కాలేదు. హోంశాఖకు రూ.9,598 కోట్లు కేటాయించినప్పటికీ శాంతిభద్రతల సమస్య ఏమాత్రం మెరుగుపడలేదు. మహిళల కిడ్నాపులు, అఘాయిత్యాలు, నేరాలు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ నివేదికలు తెల్పుతున్నాయి. కుల దురహంకార హత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. వ్యవసాయ రంగానికి కేటాయింపులు రూ.26,831 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో 75శాతం రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా కోసమే కేటాయించారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులకు రూ.26,885 కోట్లు కేటాయించినప్పటికీ కాలయాపన వల్ల వాటి అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి.గత ఎనిమిదేళ్ళుగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సరిగ్గా ఖర్చుచేయకుండా ప్రక్కదారి పడుతున్నాయి. దళితులకు మూడెకరాల భూమి ఊసే లేదు. నిరుద్యోగభృతి, గిరిజనబంధుకు కేటాయింపులేదు. బడ్జెట్‌లో ఏటా 20శాతం నిధులు రాక, దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీల కేటాయింపులు తగ్గిస్తున్నారు. ఈ తగ్గింపులు లేకుండా దారిద్ర్యరేఖ నుండి ఎగువకు తీసుకురావడానికి, విద్యా-వైద్యానికి అదనపు నిధులు కేటాయించాలని, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా అభివృద్ధికోసం ఖర్చుచేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుంది.

దళిత సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్
కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి



2014 సం" నుండి నేటి వరకు దళిత సంక్షేమానికి కేటాయిస్తున్న బడ్జెట్ కాగితాల్లో సంఖ్యల్లో పెరుగుతున్నాయి కానీ పెరిగిన సంఖ్యల్లో సగం కూడా ఖర్చు చేయకపోతే దళితులకు ఒరిగేదేమీ లేదు.దళితుల మౌలిక ప్రయోజనాల కోసం ప్రతి పైసా ఖర్చు చేయాలి.బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పెంపుదలను హర్షం వ్యక్తం చేస్తూనే అది ఖర్చు చేయని వైనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద గత ఏడాది33,907కోట్ల రూ. లు కాగా ఈ సంవత్సరం 36,750 కోట్లు కేటాయించారని కేవలం రూ. 2813కోట్లు పెంచారు.దళిత సంక్షేమానికి 2022-2023 లో రూ.31770కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.34.475 301కోట్లు కేటాయించారు.ఇందులో రూ.2705 కోట్లు పెంచారు. ఈ మొత్తం కేటాయింపుల్లో 60 శాతం కూడా ఖర్చు చేయలేదు.ప్రతి ఏటా కాగితాల్లో పెరుగుతున్న అంకెల్ని చూసి మురిసిపోవాలా? అని ప్రశ్నించారు.

బడ్జెట్ భారీ సారం బలహీనం
సీపీఐ(ఎం) భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



రాష్ట్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ భారీగా ఉన్నా సారం మాత్రం బలహీనంగా ఉంది.జిల్లా ప్రయోజనాలకు అనుకూలంగా లేదు.పెండింగ్‌లో ఉన్న చిన్నానీటి వనరులు, 8మండాలల్లో ప్రవహించే మూసీ కాలువ ఊసే లేదు.గంధమల్ల ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు, జిల్లా కేంద్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై బడ్జెట్‌లో స్పష్టత లేదు.విద్యార్థుల స్కాలర్‌షిప్ లకు తగినవిధంగా కేటాయింపులు లేవు. బీసీ సంక్షేమాన్ని చిన్నచూపు చూశారు.డబుల్ బెడ్ రూంలకు సరైన నిర్ణయం తీసుకోలేదు.

భారీగా పేలుడు పదార్థాలను తరలిస్తున్న ముఠాను అరెస్టు

- అరెస్టు చేసిన గుండాల పోలీసులు
- 400 జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు
- కనెక్టింగ్ వైర్ బిండల్స్, వాహనం సీజ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మరిపెడుగా గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న భారీ పేలుడు పదార్థాల ముఠాను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.డీసీపీ రాజేష్‌చంద్ర వివరాలను వెల్లడించారు.కరీంనగర్‌కు చెందిన గుండాల మండలంలోని మరిపెడదాం గ్రామానికి చెందిన మాదయ్య, యాదగిరి, కనకరాజు, ఏసోబులను పోలీసులు అరెస్టు చేశారు.కరీంనగర్ నుండి గుండాల మండలంలోని మరిపెడగా గ్రామానికి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలను తరలిస్తుండగా గుండాల పోలీసులకు అనుమానం వచ్చి వాహనంలో వెతికి పరిశీలించారు.భారీగా పేలుడు పదార్థాలు కనిపించాయి.400 జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు,కనెక్టింగ్ వైర్ బిండల్స్, వాహనం సీజ్ చేశారు.నలుగుర్ని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారు. వీరు పేలుడు పదార్థాలు వీరారెడ్డి దగ్గర విక్రయించారు.పస్తుతం ఆయన పరారీలో ఉన్నాడు.వీరారెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులను పట్టుకున్న గుండాల పోలీసులను డీసీపీ అభినందించారు.

ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటిని రెగ్యులర్‌గా విడుదల చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి



రైతులకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా వచ్చే నీటిని రెగ్యులర్‌గా విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తుంగతుర్తి ప్రాంతంలోని అనేకమంది రైతులు ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీటి కోసం ఆధారపడి వరి పంటను సాగు చేశారన్నారు. అందుకోసం కాలువలు ద్వారా వచ్చే నీరు పది రోజులకోసారి కాకుండా రెగ్యులర్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ నీరు చివరిదాకా పోకపోవడంతో రైతులు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఎస్సారెస్పీ కాలువను ఆధునీకరణ చేసి మధ్యన గండి పెట్టకుండా చివరి వరకు పోవడానికి కృషి చేయాలన్నారు.ఈరోజు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకటనలకే కాకుండా పూర్తిగా వినియోగం అయ్యేటట్టు మొత్తం ఖర్చు చేయాలని కోరారు.ఈధరణి వెబ్‌సైట్ ఆగిపోవడం చేత చిన్న రైతుల భూములు పట్టాలు కాకపోవడం చేత రైతుబంధు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.స్థానిక సమస్యలు గుర్తించి అధికారులు తగు చర్య తీసుకోవాలన్నారు.ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఫిబ్రవరి నెలంతా ప్రజా సమస్యలను సర్వే చేసి పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావడం కోసం ప్రజాఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి,పులుసు సత్యం,మండలకార్యదర్శులు వజ్జె శ్రీను, జి.ఉప్పలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

- డీసీసీ వర్సెస్ బీఎల్ఆర్
- రాజీవ్ భవన్ వేదికగా కొట్లాట
- కార్యకర్తలకు గాయాలు.. పోలీసులకు ఫిర్యాదు
- రాజీకి బడా నేతల ప్రయత్నాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రయివేట్ కార్లకు నిరసిస్తూ సోమవారం నిరసన కార్యక్రమాలు

మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఎల్‌ఐసీల చేపట్టారు. అందులో భాగంగా స్థానిక ఎల్ఐసీ కార్యాలయం వద్ద బీఎల్ఆర్ వర్గం వారు టెంటు వేశారు. దీనికి అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆ వర్గం వారు ధర్నా చేయలేదు. డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ వర్గం వారు ఆ టెంటు కిందనే ధర్నా చేశారు. అనంతరం రాజీవ్ భవన్‌లో హాత్సే హాత్ జోడో పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించేందుకు వచ్చారు. ఆ సమయంలోనే అక్కడికి వచ్చిన బీఎల్ఆర్ వర్గం మాకు సమాచారం ఇవ్వకుండా ఎలా ధర్నా చేస్తారంటూ ప్రశ్నించారు. పైగా తమ నాయకుడు పార్టీ మారుతున్నాడు అంటూ అబద్ధపు ప్రచారం ఎందుకు చేస్తున్నారని గట్టిగా నిలదీశారు. దీంతో ఇరు వర్గాల కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. నువ్వెంత అంటే నువ్వెంత అని ఒకరికొకరు దూషించుకున్నారు. అంతటితో ఆగకుండా అక్కడ ఉన్న కుర్చీలను ఒకరిపై మరొకరు విసిరేసుకున్నారు. ఇరు వర్గాల కార్యకర్తలు ఒకరిపై మరొకరు పిడుగుద్దులు గుద్దుకున్నారు. జరిగిన ఘర్షణలో ఇరు వర్గాల కార్యకర్తల అంగీలు చినిగిపోయాయి. దీంతో ఇరు వర్గాలకు చెందిన ఎనిమిది మంది కార్యకర్తలకు గాయాలయ్యాయి. ఇందులో ప్రస్తుతం కౌన్సిలర్‌గా పనిచేస్తున్న దేశిరెడ్డి శేఖర్‌రెడ్డి ఉన్నారు. ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు వన్ టౌన్ పోలీసులకు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. ఈ విషయం పెద్ద నాయకులకు తెలియడంతో నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉన్న ఆ నాయకుడు ఇరువర్గాలను రాజీకుదిరిచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

భగ్గు మన్న విభేదాలు

హైదరాబాద్ నుండి మొదలుకొని మిర్యాలగూడ నియోజవర్గం వరకు కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. మొదటి నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో మూడు గ్రూపులు ఆరుగురు కార్యకర్తలు అనే రీతిలో కొనసాగుతుంది. ఈ పార్టీ నుండి వచ్చే ఎన్నికల్లో టికెట్టు దక్కించుకునేందుకు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఒక వర్గం నడిపిస్తుండగా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లక్ష్మారెడ్డి మరో వర్గం నడిపిస్తున్నారు. గతంలో రెండు సార్లు పోటీ చేసి ఓడిపోయిన అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి మరో వర్గం ఏర్పడి కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రధానంగా ఈ ముగ్గురు పోటీ పడుతుండగా పరోక్షంగా మరికొంతమంది టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తుంది. ఇందులో నియోజకవర్గ పెద్ద దిక్కుగా ఉన్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పోటీ, లేకపోతే అతని కుమారుడిని బరిలో దింపుతాడని ప్రచారం నడుస్తుంది. ఈ నేపథ్యంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం ఆశిస్తున్నా వారి సంఖ్య పెద్దగానే ఉంది.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
మంగళవారం 07 ఫిబ్రవరి 2023



ఎల్‌ఓసీ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి, రామన్న పేట మండలలో అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన 5 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసీ పత్రాలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. మండలంలోని మాంద్ర గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల యాదమ్మకి రూ.3లక్షలు ఎల్ ఓసీ పత్రాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా సిరిపురం గ్రామానికి చెందిన సిలివేరు జ్యోతి ఎల్ ఓసీ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు.

బీసీల పట్ల వివక్షను సహించేది లేదు

నవతెలంగాణ-హాలియా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి కేవలం 2 శాతం మాత్రమే కేటాయించడం బీసీల పట్ల వివక్ష ప్రదర్శించడమేనని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులుయాదవ్ విమర్శించారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు జనాభా థామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా నామమాత్రపు కేటాయింపులతో బీసీల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలలో అణచివేత ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వాలకు బీసీల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్ష , కార్యదర్శులు మోర మధు యాదవ్, నకినబోయిన సతీష్ ముదిరాజ్, బోయపల్లి సైదులు గౌడ్, పామనగుండ్ల లాలయ్య గౌడ్, మేకల శివయాదవ్, నాగరాజు రజక, కాంచాని సైదులుయాదవ్, రాంబాబు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలివ్వాలి

- కేసీఆర్ మాటలు నీటి మూటలేనా
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి

అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని, కేసీఆర్ మాటలు నీటి మూటలేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. సోమవారం చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం నాయక్ తహసిల్దార్ హర్షద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయి 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేదలకు డబల్ బెడ్ రూమ్‌లు లేవని, ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ కట్టించి ఇస్తానని మాట ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. ఒకవేళ డబుల్ బెడ్ రూములు ఏర్పాటు చేసిన లాటరీ పద్ధతిలో బీఆర్ఎస్ కార్యకర్తలకే ఆ డబల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారని ఆరోపించారు. తక్షణమే ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అసెంబ్లీలో ఇండ్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలు ఇచ్చే జీఓను అమలు చేయాలని అసెంబ్లీలో ప్రకటనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి ఉడుకుంట్ల రాములు, పడకంటి వీరమ్మ, పడకండి బక్కయ్య, పడకంటి జంగయ్య పడకండి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : అర్హులైన పేదలకు ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బండపాలెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం క్యాంపెను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదిమల్ల నాగయ్య, చెవ్వగోని నాగయ్య, నాయకులు మల్లయ్య, శ్రీరాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దామచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించాయన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఎంతోమంది ప్రజలు సొంతిల్లు లేక నానా అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. తక్షణం ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను ఆయా పేదలకు కేటాయించాలని కోరారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు పాపా నాయక్, సీఐటీయూ నాయకులు సుభాని, దయానంద్ , రవి, కరీమా, గోపి, హనుమంతు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



కేతపల్లి

వేములపల్లి : అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని మండలంలోని ఉమ్మడి అమనగల్లు గ్రామపంచాయతీకి చెందిన లబ్ధిదారులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవడం కోసం సొంత స్థలాలు లేక, స్థలాలు ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునే స్తోమత లేక ఇబ్బంది పడుతున్నారన్నారు.



దామరచర్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో పేదలకు ఇంటి స్థలాలు ఇండ్లు నిర్మించడం కోసం మూడు లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారన్నారు. ఎన్నికలై నాలుగు సంవత్సరాలు దాటిన ఇంతవరకు అమలు ఊసే లేదన్నారు. ప్రభుత్వాలు స్పందించి ఇల్ల స్థలాలు లేని వారికి స్థలాలను, స్థలాలు ఉన్నవారికి ఇండ్లు నిర్మించుకోవడం కోసం



వేములపల్లి

మూడు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడిరెక్క వెంకన్న, యాపేతు, ఏసు, వరిగల వినోదు, బంటు ఎల్లయ్య, నాగేశ్వరరావు, పాపయ్య, లక్ష్మమ్మ, సావిత్ర, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు 44 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి, భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, పంచాయతీలకు సంబంధించినవి, ఎస్‌సీ కార్పొరేషన్, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



ఇండ్లు లేని మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని స్థలం ఉన్న కార్మికుల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ. సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డ్వాక్రా కార్మికులు సుమారు 750 మంది పారిశుద్యం, ట్రాక్టర్ వివిధ వాహనాల డ్రైవర్లు, ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై, పార్కుల నిర్వహణ, వివిధ విభాగాలలో పనిచేస్తున్నారన్నారు. అందులో 90 శాతం మంది దళితులని, ఇండ్లు లేని నిరుపేదలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ ప్రత్యేకంగా స్థలం కొనుగోలు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి మున్సిపల్ కోటర్స్‌గా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ వహించి కార్మికుల కాలనీ నిర్మించి పంపిణీ చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు ఇతర సమస్యలు చర్చించిన సందర్భంలో మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వ హామీ ప్రకారం మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, యూనియన్ నల్లగొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, పెరిక అంజమ్మ, ఇస్రము పాండు, పందుల లింగయ్య, ఏర్పుల శ్రావణ్ కుమార్, జీడిమెట్ల నరసింహ, కత్తుల సావిత్రమ్మ ,తీగల ఎల్లమ్మ, యాదయ్య, అనుసూర్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల పొలాల నుండి అక్రమంగా వెళ్తున్న వాహనాల యాజమానిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 240, 224 మధ్య భూమిలో రైతుల భూముల నుండి అక్రమంగా కంపెనీ బండ్లు వెళ్లకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చింతపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు వృద్ధ రైతులతో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ హర్షద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారీ ఐలయ్య మాట్లాడారు. రైతుల పట్టా భూముల నుండి ఐఎంఆర్ కంపెనీకి అక్రమ దారికి తహసీల్దార్, మండల ఆర్ఐ, సర్వేయర్లు కంపెనీకి అనుకూలంగా సర్వే రిపోర్ట్ (పంచనామా) వారి దారికి అనుమతి ఇచ్చినట్లు కంపెనీ యాజమాన్యం చెబుతున్నారని, ఆ పంచనామాను అడ్డుపెట్టుకొని రైతుల భూముల మధ్యన కంపెనీకి అక్రమంగా రోడ్డును వేస్తున్నారని రైతులు తెలియజేశారని తెలిపారు. ఇదివరకే మండల తహసీల్దార్ సర్వే నివేదికలో నెంబర్ 240, 224 మధ్యన నక్ష ప్రకారం ఎలాంటి కాలిబాట గానీ, ఎడ్ల బండి బాటగానీ, ఎలాంటి రహదారి లేదని నివేదికను సమర్పించినారని, కంపెనీ యాజమాన్యానికి చట్ట విరుద్ధంగా మండల తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్లు కుమ్మక్కై కంపెనీ యాజమాన్యం చూపిన ప్రలోభాలకు లొంగి రైతుల భూముల నుండి దారికి అనుమతులు ఇచ్చి, పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి బొక్కల కంపెనీ, తౌడు కంపెనీల పై చర్య తీసుకుని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, నల్లగొండ జిల్లా కలెక్టర్ తక్షణమే కంపెనీ అనుమతులు రద్దు చేయాలని రైతులు కోరుతున్నారన్నారు. రైతుల భూముల నుండి అర్ధరాత్రి వేళ కంపెనీ బండ్లు వెళ్లడంతో రైతులు పంటలు దెబ్బతింటున్నాయని, దీంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, రైతులు పడకంటి వీరమ్మ పడకంటి బక్కయ్య, పడకంటి కృష్ణయ్య, పడకంటి మాదారు, పడకండి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



చిట్యాల

నవతెలంగాణ-చిట్యాల

ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కోసం ఫిబ్రవరి 9న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు కార్మికులకు పిలుపునిచ్చారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఇండ్ల స్థలాల కోసం అనేక జిల్లాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు గత ఆరు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, కొన్ని గ్రామాలలో, పట్టణాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిన పేదలకు కేటాయించలేదని. తక్షణమే పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం లక్షలాది మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారని, సొంత ఇల్లు లేకపోవడం



మర్రిగూడ

వల్ల పేదలు తాము చేసిన కష్టాన్ని అద్దెకే చెల్లించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామి ప్రకారం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఈ డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 9న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాలో లబ్ధిదారులందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, చిట్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు కల్లూరు కుమారస్వామి, మెట్టు పరమేష్, రామానుజమ్మ, కల్లూరి లక్ష్మయ్య, రాములు, నర్సింహ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వీరనారి సాకలి ఐలమ్మ స్వగ్రామం పాలకుర్తి నుండి హైదరాబాద్ వరకు తలపెట్టిన పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామపంచాయతీలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లీ హన్మంతు, పెరుమాండ్ల మంజుల, తుప్పరి యాదయ్య, పూలే ముత్తమ్మ, బొడ్డుపల్లి మోహనయ్య, ఒంపు వెంకటయ్య, ఎడ్ల నరసింహ, ఎడ్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సహాయం అందించాలి

- జిల్లా జడ్జి జగ్జీవన్‌కుమార్

నవతెలంగాణ-నల్లగొండ



వివిధ కోర్టులలో క్రిమినల్ కేసులలో ముద్దాయిలుగా ఉండి న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని స్థితిలో లేనప్పుడు వారికి ఉచితంగా న్యాయ సహాయం అందించేందుకు ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులను ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా జడ్జ్ బీఎస్.జగ్జీవన్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కోర్టు భవనాల సముదాయంలో డిఫెన్స్ న్యాయవాదుల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, బాలలు పేద వర్గాలకు చెందినవారు, జైల్లో ఉన్న విచారణ ఖైదీలు న్యాయ విషయం కోసం ఈ కార్యాలయాన్ని సంప్రదించి ఉచితంగా న్యాయ సహాయం పొందాలన్నారు. పేదవాడిగా ఉన్నందుకే న్యాయం అందడం లేదనే భావన ప్రజల్లో రావద్దని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, న్యాయమూర్తులు జయరాజు న్యాయ సహాయం గురించి వివరించారు. న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి దీప్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నిమ్మల భీమార్జున్‌రెడ్డి, మిరియాల లెనిన్ బాబు, మొద్దు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా బడ్జెట్

- బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్
- అంబేద్కర్ విగ్రహం ముందు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన

నవతెలంగాణ-నల్లగొండ



బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఉందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం 30 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దీపెందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం 2,90,396 లక్షల కోట్ల బడ్జెట్లో 65 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 6,229 కోట్లు కేటాయించి బీసీల గొంతుకోసి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అప్పులేమో బీసీలకు సంపదేమో అగ్రవర్ణాలకా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని 30 వేల కోట్లు కేటాయించి బీసీలపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. అంతేకాకుండా బీసీ సబ్ ప్లాన్, బీసీ బంధును తక్షణమే ప్రవేశపెట్టి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, బీసీ యువజన సంఘం నాయకులు యలిజాల రమేష్, బట్టు శ్రీశైలం, రవీందర్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28 లోగా సీఎంఆర్‌ను అందివ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలోని 2021 - 22 సంవత్సరం రబి సీజన్‌కు సంబంధించి రైస్ మిల్లర్లు ఈ నెల 28వ తేదీలోగా సీఎంఆర్ (కష్టమెల్లింగ్ రైస్)ను ఎఫ్సీఐకి పూర్తిగా అందివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు రైస్ మిల్లర్లకు సూచించారు. సోమవారం తన చాంబర్లో రైస్ మిల్లలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3,27,653.560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు అందివ్వగా 2,18,341 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉందన్నారు. రైస్ మిల్లర్లు నేటికీ 1,61,414 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ఎఫ్సీఐకి అందించారని మిగతా బియ్యాన్ని ఈనెల 28లోగా ఎఫ్సీఐకి అందివ్వాలని సూచించారు. పౌరసరఫరాల అధికారులు రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైస్ మిల్లర్లు సీఎంఆర్‌ను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వీ.వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ పరిధిలో జాతీయ రహదారి 65 రోడ్డు ప్రమాదంలో పలువురికి పలు గాయాలైన సంఘటన చోటు జరిగింది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన 20 మంది వృత్తిరీత్యా కూలి పనులకు వచ్చిన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తూ డివైడర్ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాదు నుండి విజయవాడకు వెళుతున్న పెట్రోల్ ట్యాంకర్ ట్రాక్టరును ఢీకొట్టింది. దీంతో 11 మందిని చికిత్స నిమిత్తం నార్కట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా, ఇద్దరిని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు, మిగతావారు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.



నకిరేకల్ ఎల్ఐసీ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

దేశవ్యాప్తంగా ఎల్ఐసీని కార్పొరేటర్లకు అమ్మే బీజేపీ కుట్రలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎల్ఐసీ శాటిలైట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకుముందు రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్ర ముగింపును పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేసి పట్టణంలో హత్ సే హత్ జోడోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, టీపీసీసీ ప్రతినిధి దుబ్బాక నరసింహరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, ప్రతినిధి సుంకర బోయిన నరసింహయాదవ్, నాయకులు జటంగి వెంకట నరసయ్య, మహేందర్ రెడ్డి, లింగాల వెంకన్న, సామ రవీందర్ రెడ్డి, కొత్తపల్లి సైదులు, కోట పుల్లయ్య, రాచకొండ లింగయ్య, యాస కరుణాకర్‌రెడ్డి, ముక్కామల శేఖర్, బొంబాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'పై ఇంటింటి ప్రచారం చేపట్టాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి మెప్మా సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నల్లగొండ పట్టణంలో ఆరు వార్డులలో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వారికి కావలసిన త్రాగునీరు, ఇతర సదుపాయాలన్నీ కల్పించాలని సూచించారు. పట్టణంలోని ఐదవ వార్డులో గల మహిళా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం నేటితో మూగుస్తుందని, అనంతరం డైట్ కళాశాల కాళోజి ఆడిటోరియంలో రేపటి నుండి ఏర్పాటు చేయనున్న కంటి వెలుగు శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు మూర్తుజా, శంకర్, టీఎంసీ, సీఓలు, మెప్మా మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఐదు ఆరోగ్య ఉపకేంద్రాలకు రూ.కోటి మంజూరు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని ఐదు ఆరోగ్య ఉప కేంద్రాలకు కోటి రూపాయలు ప్రభుత్వ మంజూరు చేసిందని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేవరకొండ మండలం పడమటిపల్లి, దేవరకొండ, డిండి మండలం చెరుకుపల్లి, చందంపేట మండలం కంబాలపల్లి, పీఏ పల్లి మండలం గుడిపల్లి, ఆరోగ్య ఉపకేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి రూ. 20 లక్షల చొప్పున మంజూరయ్యాయన్నారు. నూతనంగా మంజూరైన ఆరోగ్య ఉప కేంద్రాలకు త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు, వైద్య శాఖ మంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షునిగా జోసెఫ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా నాగటి జోసెఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా ఎస్సీలకు రాజ్యాధికారం దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, బెజ్జం సాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్, జిల్లా అధ్యక్షులు బోగరి అనిల్, కార్యదర్శి బోగరి రామకృష్ణ, నాగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కెమిస్ట్రీ ఫార్మా రంగంలో ఉజ్వలమైన భవిష్యత్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కెమిస్ట్రీ ఫార్మా రంగంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ఆచార్యులు, మన్నే అచ్చిరెడ్డి మెమోరియల్ లెక్చర్ ఆచార్య సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు . సోమవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ హైదరాబాదు వారి సహకారంతో, ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేడు ప్రపంచం ముందున్న అనేక సవాళ్లను భారతదేశం సగర్వంగా నిలబెట్టగలిగే స్థానములో ఫార్మ రంగం ఉన్నట్లు తెలియజేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అనేక పరిశోధనలు ప్రపంచ ఫార్మా రంగానికి చుక్కానిగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మా రంగానికి ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ విశేషమైన సేవలు అందించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలుగా ఆచార్య ఎం. వసంత వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆచార్య వసంత ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సచిన్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఆచార్య ఆలువల రవి, డాక్టర్ వై ప్రశాంతి కన్వీనర్ గా, వ్యవహరించారు డాక్టర్ దోమల రమేష్, డాక్టర్ ఎస్ కళ్యాణి, డాక్టర్ రూప, డాక్టర్ జ్యోతి, శంకరాచారి, అమరేందర్, భువన, రవీందర్ రెడ్డి, సఫియా, శ్రీధర్ రావు తిరుపతి, కాంతమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
మంగళవారం 07 ఫిబ్రవరి 2023



'కంటి వెలుగు'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని మున్యానాయక్‌తండాలో కంటివెలుగు శిబిరాన్ని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ హర్షవర్ధన్ సందర్శించి మాట్లాడారు.కంటివెలుగు శిబిరాలలో ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు బికారునాయక్, ఎంపీటీసీ ధరావత్ సుశీలసాగర్‌నాయక్, ఎంపీఓ గోపి, కంటివైద్యనిపుణులు రేణుక, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ నరేందర్, ఆపరేటర్ సలీం, సూపర్‌వైజరు శిరోమణి, కార్యదర్శి వసంత, ఏఎన్ఎంలు భిక్షమమ్మ, ఉష, ఆశాలు పాల్గొన్నారు.



వైభవంగా సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ సమీపంలోని పనిగిరి గుట్టపై స్వయంభుక్త సీతారామచంద్రస్వామి కళ్యాణం సోమవారం తెల్లవారుజామున అత్యంత ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలను పూలమాలతో అలంకరించారు. మేళతాలలతో గుట్ట పైనుండి కిందికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి పూజలు నిర్వహించి కళ్యాణం పూర్తయ్యే వరకు అక్కడే ఉన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసినట్టు ఈవో కొండారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట సూర్యప్రకాష్, గుండా రమేష్, బెల్లంకొండ సైదులు, అశోక్, వెన్న తిరుపారెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి పద్మ, గుండ ఫణి కుమారి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండోవిడత 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండలంలోని కల్లూరు గ్రామంలో సోమవారం కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య కంటి వెలుగు అధికారి డాక్టర్ సాహితీ, తహసీల్దార్ సరితతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, ఎంపీటీసీ నాగవేణి గురవయ్య, చిల్లెపల్లి సింగిల్ విండో చైర్మెన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, పెంచికల్‌దిన్న వైద్యాధికారి సీత మహాలక్ష్మి, ఎంపీఓ విజయకుమారి, మాజీ జెడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి,మాజీ వైస్ఎంపీపీ మాధవరావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, మాజీ సర్పంచ్ మేకపోతుల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి కె.పద్మ, అంగన్వాడీ టీచర్స్,వీబీకేలు, యూత్ అధ్యక్షులు నందిపాటి హిందూజ, వార్డుసభ్యులు శ్రీనివాస్, జీ.సంతోష్,కృష్ణయ్య,ఎస్.వెంకటమ్మ,గజగంటి ప్రవీణ్, బుడిగ సతీష్, ఉప్పెల్లిరవి,ఉప్పెల్లి రాజశేఖర్,లకుమల్ల నాగరాజు పాల్గొన్నారు.

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం కమనీయం

- ఘనంగా ఎదుర్కోలు కార్యక్రమం

నవతెలంగాణ-అర్వపల్లి



శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం కమనీయంగా వైభవంగా నిర్వహించారు.స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమంలో భాగంగా అత్యంత భక్తి అమ్మవారు కోలాటాలతో వీధుల్లో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించి ఎదురుకోలు కార్యక్రమంతో స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందుకు స్వామివారికి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.వేద పండితులు సాక్షిగా మంత్రోచ్చారణతో గోవింద నామస్మరణతో జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పట్టువస్త్రాన్ని సమర్పించారు.స్వామివారి కల్యాణంలో జెడ్పీటీసీ, సర్పంచ్, ఆలయ చైర్మెన్, డైరెక్టర్లు, డైరెక్టర్ల దంపతులు, పలువురు భక్తులు కల్యాణమండపంలో కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ దంపతులు, సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య, ఎంపీటీసీ కనుక పద్మ శ్రీనివాస్, ఆలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, ప్రభాకర్ దంపతులు, ఆలయ డైరెక్టర్లు, ఆలయ అర్చకులు పవన్ దీక్షితులు, రాంబాబుఆచార్యులు, పవనాచార్యులు సాయి పవనాచార్యులు,మాధవశర్మ, ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, భక్తులు పాల్గొన్నారు.

గౌడలు ఐక్యంగా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలి

నవతెలంగాణ-మోతె

గౌడలు ఐక్యంగా ఉండి కంఠమహేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని గౌడ జనహక్కుల పోరాట సమితి కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి సూరమాంబ జరుగుతున్న దేవాలయ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.గౌడ కులస్తుల ఆరోగ్య దైవమైన కంఠమహేశ్వరస్వామి సురమాంబ దేవాలయ అభివృద్ధికి గౌడులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుశర్ల సోమయ్య,నాగమల్లయ్య, బూడిద సాయిలు, శేఖర్, మండల లింగస్వామి, దుశ్చర్ల వెంకన్న పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు

నవతెలంగాణ-చివ్వెంల



దురాజ్ పల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర కోసం 8 ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేశామని డీఎంహెచ్‌ఓ కోటాచలం తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఇట్టి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేశామని, శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశామని, 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నట్లు, వైద్య సహాయం అవసరమైన వారు దగ్గరలోని ప్రథమ చికిత్స శిబిరాలను వద్ద వైద్య,ఆరోగ్య సలహాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, లింగమంతుల జాతర క్యాంపు అధికారి డాక్టర్ శ్రీనివాసరాజు, భూతరాజుసైదులు, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సురేష్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో కాంగ్రెస్ చేసిన త్యాగాలను, చరిత్రను మరిచిపోవద్దు

- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్‌గాంధీ చేస్తున్న కృషిని ప్రతి కార్యకర్తా ప్రజలకు వివరించాలని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.సోమవారం స్థానిక 24 వ వార్డులో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశ సమైక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే సదుద్దేశంతో, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాని పరిస్థితుల్లో జరుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ యాత్ర కొనసాగించడం జరుగుతుందని వివరించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా అనవసరమైన విషయాలను చర్చకు తీసుకువచ్చి సమస్యలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.నేటి నుండి 60 రోజులపాటు ప్రతి ఇంటింటికి చేరే విధంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.కార్యకర్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం గడప గడపకు తిరుగుతూ హాథ్ సే హాథ్ జోడో ప్రాముఖ్యతను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ, డోర్ స్టిక్కర్లను అంటించారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యండి అంజద్ అలీ అధ్యక్షతన వార్డు భాద్యులు అన్నమయ్య రాము,చెరుకు రాము,నల్లమాస సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హాథ్ హాథ్ జోడో అభియాన్ యాత్ర సూర్యాపేట నియోజవర్గ కన్వీనర్ ధరావత్ వీరన్ననాయక్,కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్‌రావు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సూర్యాపేట మండలఅధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, పెన్‌పహాడ్‌మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు,1 వ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ జిల్లాఉపాధ్యక్షుడు కాసా రంగయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు నాగులవాసు,అక్కెనపల్లిజానయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి సైదులుముదిరాజ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణఅధ్యక్షుడు రావులరాంబాబు, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, రెడ్‌హౌస్ ఇన్‌చార్జి నరేందర్‌నాయుడు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పఠాన్ సమీర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గార్లపాటి వెంకట్‌రెడ్డి, జమాండ్ల సత్యనారాయణరెడ్డి, గుద్దేటి వెంకన్న, కోడి శివ, వాంకుడోతురవి, పసుల అశోక్‌యాదవ్,చింతల నాగరాజు, చెరుకుసాయి, ఖమ్మంపాటి మధుకర్, శివనాయక్, మండల సంజయ్య,మహేష్, సాత్విక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కొనసాగుతున్న చీదెళ్ల జాతర

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర రెండవ రోజు సోమవారం అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఇంటికొక ప్రభబండ్లు కట్టి, మహిళా కోలాటాల మధ్య బోనాలతో ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. జాతర నేపథ్యంలో గ్రామానికి బంధువుల రాకతో పండగ వాతావరణం నెలకొంది. గత సంవత్సరం ఇదే సమయంలో కొంత గలిబిలి జరుగగా ఈ సారి అటువంటి సంఘటనలు జరుగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం జరుగకుండా ఆలయ చైర్మెన్ మోదుగు నర్సిరెడ్డి ఏర్పాట్లు చేశారు.బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, వివిధ పార్టీల నాయకులు గుర్రం అమృతారెడ్డి, కీర్తి వెంకట్రావు, సలిగంటి వీరేంద్ర, పోకల రాములు, చినపంగి నర్సయ్య, వరికల్లు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



భక్తులలో కనిపిస్తున్న సంతోషమే రాష్ట్రాభివృద్ధికి నిదర్శనం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



పెద్దగట్టు జాతరకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులలో కనిపిస్తున్న కోలాహలం, సంతోషమే రాష్ట్రాభివృద్ధికి నిదర్శనమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.అట్టహాసంగా ప్రారంభమైన పెద్దగట్టు జాతర నేపథ్యంలో సోమవారం లింగమంతుల స్వామి అమ్మవార్లను మంత్రి దర్శించుకున్నారు.డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, గట్టు చైర్మెన్ కోడిసైదులుయాదవ్‌తో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం మీడియా మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలు అభివృద్ధియజ్ఞంతో ఎడారిలా ఉన్న ఈ ప్రాంతం సస్యశ్యామలమైందన్నారు.కాళేశ్వరం మొదటి ప్రతిఫలం అందుకున్న ప్రాంతం సూర్యాపేటనే అన్న మంత్రి గోదావరి జలాలతో లింగమంతుల స్వామి పాదాలను తడి పామన్నారు.లింగమంతుల స్వామి పాదాలు కడిగే భాగ్యం కేసీఆర్‌కే దక్కిందన్నారు.స్వామి వారి ఆశీస్సుల తో దేశంలోనే సూర్యాపేట, నల్లగొండ జిల్లాలు వరి ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాయని తెలిపారు.కాలం కలిసొచ్చి పాడి పంటలు బాగా పండాలని లింగమంతుల స్వామిని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు.ప్రతిఒక్కరికీ లింగమంతుల స్వామి ఆశీస్సులు ఉండాలన్న మంత్రి స్వామి వారి ఆశీస్సులతో మళ్ళీ జాతర నాటికి తెలంగాణా మరింత అభివృద్ధి చెంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అంగరంగ వైభవంగా పెద్దగట్టు జాతరను ప్రారంభించుకున్న జాతరకు లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారని తెలిపారు.రాత్రి నుండి మొక్కులు చెల్లించుకోవడానికి తరలిస్తున్న భక్తులతో ఓ లింగా ..నామస్మరణం .. భేరీల మోతలు... గజ్జల చప్పుళ్ళు, సంప్రదాయ నృత్యాలతో పెద్దగట్టు జాతర పరిసరాలు మారుమోగిపోతున్నాయన్నారు.మంత్రి వెంట పెద్దగట్టు ఆలయ కమిటీ చైర్మెన్ కోడిసైదులు, ప్రజాప్రతినిదులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునగాల

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని జీపీ వర్కర్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమపంగు రాధాకృష్ణ కోరారు. సోమవారం మునగాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఈ కోడ్ వల్ల గ్రామ పంచాయితీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీలో అత్యధికంగా దళితులు గిరిజనులు బలహీన వర్గాలకు చెం దిన పేదలే విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తుచేశారు. సమస్యల పరిష్కారం కోసం సాగుతున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీ వర్కర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, రేణుక లంజపల్లి బిక్షం, ఎల్.నాగార్జున, దుర్గారావు, తిరుపమ్మ మేరుగ తిరపయ్య పాల్గొన్నారు.

హాత్ సేహాత్ అభియాన్ యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మఠంపల్లి

రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర విజయవంతమైందని , దాని కొనసాగిపుగా చేపడుతున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజీనాయక్ అన్నారు. ఈసందర్భంగా సోమవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీను, బడవ తండా సర్పంచ్ గోవిందు నాయక్, మంచ్యా తండా సర్పంచ్ మీనా సక్రియనాయక్, మాజీ జెడ్పీటీసీ సింగారపు అరుణ సైదులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కుక్కల నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ తెల్లభాటి, యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెపంగు నాగుల్ మీరా, మైనారిటీ సెల్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.



లంపిస్కిన్ టీకాలకు సహాయం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆవులకు సోకే లంబసింగి వ్యాక్సిన్ టీకాల కోసం మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి సోమవారం పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డికి 50వేల రూపాయలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ జక్కుల వెంకయ్య, కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, భాస్కర్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏ రంగానికి ఉపయోగపడని బడ్జెట్

నవతెలంగాణ-గరిడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఏ రంగానికి ఉపయోగపడే విధంగా లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కీతవారిగూడెంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో వైద్య రంగానికి 121 కోట్లు కేటాయించడం వైద్యరంగం వెనకబడి పోతుందని, రుణమాఫీకి, రోడ్లు భవనాలకి కేటాయించిన బడ్జెట్ దేనికి సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటనలకే అధిక నిధులు కేటాయిస్తూ ప్రచారార్భాటానికి ఎక్కువ కేటాయించటం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి శ్రీనివాస్, గ్రామశాఖ కార్యదర్శి బొమ్మకంటి వెంకయ్య, రైతుసంఘం నాయకులు జుట్టుకొండ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని లింగాల గ్రామానికి చెందిన తోడుసు పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కుటుంబానికి సోమవారం బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు కేసిరెడ్డి కోటిరెడ్డి కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయాన్ని గ్రామ యువత ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో యువకులు బొల్లం నాగరాజు, సురేష్, విజయ్, ఉపేందర్‌రెడ్డి, కొమ్ము నాగరాజు, నరేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను అందరి సహకారంతో అభివృద్ధికి కృషి

- సూర్యాపేట కలెక్టర్ వెంకట్రావ్

నవతెలంగాణ-కోదాడరూరల్



సూర్యాపేట జిల్లాను అందరు సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి శాఖ నుండి అధికారులు హాజరు కావాలన్నారు. అధికారులు హాజరుకాని పక్షంలో గైర్హాజరుకు కారణం తెలియజేయాలన్నారు. సమాచారం ఇవ్వకుండా గైర హాజరయ్యే అధికారులపై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారంలో నిర్వహించే కార్యక్రమాల కాలనీ పట్టికను వెల్లడించారు. మంగళవారం భూమి సేకరణ భూ సమస్యలు, ప్రతి బుధవారం పట్టణ పరిధిలో నిధుల వినియోగం గురించి, ప్రతి గురువారం జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరుపై, శుక్రవారం పట్టణంలో శానిటేషన్ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ, ప్రతి శనివారం ధరణి సమస్యలు, జిల్లాలోని ఆర్‌డీవోలు, అడిషనల్ కలెక్టర్లు, తహసీల్దారులు ధరణి సమస్యలపై నివేదిక అందించాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించి విద్య అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రతి మండలానికి ప్రత్యేక అధికారి నియమించి అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. 58, 59 జీవోలను వేగవంతం చేయాలన్నారు. కోదాడ పట్టణంలో రెండు పడకల గదుల ఇండ్లలో నిర్మాణం పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జాతర అనంతరం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు సందర్శించి పక్కా ప్రణాళికతో ప్రజల సహకారంతో జిల్లాలో అభివృద్ధి పథంలో నడుపుతానని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఎల్.కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి , తహసీల్దార్లు శ్రీనివాస్ శర్మ, పంచాయతీరాజ్ డీఈ సతీష్ బాబు, డీఈవో దేవకరణ, ఆర్ఐ వెంకట్ నగేష్, గంటే పంగు విక్రమ్, సట్టు రాధిక తదితరులు పాల్గొన్నారు.

నల్లబండగూడెం లింగమంతుల జాతరకు పోటెత్తిన జనం



నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని నల్లబండగూడెం లింగమంతుల జాతరకు సోమవారం జనం పోటెత్తారు. ఓలింగా ఓలింగా అంటూ భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరిన అనంతరం తమ ముక్కులను చెల్లించుకున్నారు. చుట్టుపక్కల అన్ని గ్రామాలు జిల్లాల నుండి జనం భారీగా వచ్చారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చిన్న గట్టు జాతరకు అటు ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు అధికంగా వచ్చారు.సర్పంచ్ సుశీల బెంజిమెన్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూశారు.అనంతరం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.రాష్ట్రంలో పెద్దగట్టు జాతరగా లింగమంతులు జాతర ఉండగా ప్రస్తుతం నల్లబండగూడెం లింగమంతుల జాతర ను చిన్న గట్టు జాతరగా పేరుగాంచింది.జాతరలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యరమాల క్రాంతికుమార్, ఉపసర్పంచ్ కొల్లూరి రామారావు,మాజీ సర్పంచ్ రంగారావు, మాజీ ఎంపీటీసీ శరభయ్య, బీఆర్ఎస్ నాయకులు కంచుగంటి గోపి, గోసుగోపి, మెండెంగోపి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సంస్కృతికి ప్రతీకగా జాతరలు

నవతెలంగాణ-కోదాడరూరల్



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని బోడిగుట్టపై నూతనంగా ప్రతిష్ఠించిన లింగమంతుల స్వామి దేవాలయం వద్ద రెండవ రోజు జాతర అంగరంగ వైభవంగా జరిగింది. అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ప్రజలు ఆలయం వద్ద జంతువులను బలించి తమ మొక్కులను తీర్చుకున్నారు.రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆలయ పూజారులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతరలు ,పండుగలు తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే పండుగలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు.భక్తి భావనలు పెంపొందించే ఇలాంటి జాతరలు ప్రజలందరూ ఐక్యతను చాటుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గుడి, చెరువు చుట్టూ చేపట్టాల్సిన అభివద్ధి పనుల గురించి మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కౌన్సిలర్ కల్లూరి పద్మజ,ఈదుల కష్ణయ్య మాదాల ఉపేందర్ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు త ది త రు లు పాల్గొన్నారు.



రామచంద్రు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పాలబిందెల రామచంద్రు ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో 10రోజుల కింద మృతి చెందాడు.కాగా ఆయన చిత్రపటానికి సోమవారంఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించడంతోపాటు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, కాలనీవాసులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ సదస్సుకు తరలిన కార్మికులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఐఎఫ్‌టీయూ ప్రాంతీయ సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు బయల్దేరి వెళ్లారు.తరలివెళ్లిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి సాయిరామ్, ఊరడి రామచంద్రు,తోకల నర్సింహులు,కర్రె మధు, పాముల మల్లేష్, బచ్చుల రాజు, చింతల కనకయ్య, కాకళ్ళ కనకయ్య, రంగ కనకయ్య, పిట్టల పాండు తదితరులు ఉన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది కానీ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో రైతులకు తెలియడం లేదని,విద్యుత్ సరఫరా చేసి ఆదుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ కోరారు. సోమవారం ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు యాసంగి పొలాలు నాటుపెట్టుకున్న క్రమంలో ఇప్పటికీ పెట్టిన పంట సరిగా ఎదుగక పురుగుల మందులు పిచికారీ చేసి లబోదిబో అంటున్నారన్నారు.దీనికి తోడు కరెంట్ ఎప్పుడు వస్తుంతో..ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,గొట్టిపాములరాజు, మాటూరు జానమ్మ, ఆంజనేయులు,పరుశరాములు, పవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలాసత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 35 ఫిర్యాదులను ఆమె ప్రజల నుండి స్వీకరించారు. రెవెన్యూ శాఖ 28, విద్యాశాఖ 2, జిల్లా పంచాయతీ అధికారి 2, అటవీశాఖ, వైద్య శాఖ, దేవాదాయ శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు



గీత కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి కింద పడి గాయపడి మృతి చెందిన కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటివెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన దూసరి శ్రీనివాస్ శనివారం సాయంత్రం తాడిచెట్టు పై నుండి పడడంతో వారికి తీవ్ర గాయాలు కాగా ఆయన్ను పరామర్శించి మాట్లాడారు. ఈమధ్యకాలంలో అత్యధికంగా గీత కార్మికులు తాటి చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయాలు కావడం అలాగే వారు పూర్తిగా వృత్తి చేయలేని స్థితిలో ఉంటున్నారన్నారు.కొందరు మరణించార న్నారు.కావున ప్రభుత్వం వెంటనే వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.గాయపడి వృత్తి చేయలేని వారికి రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.అలాగే ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీ మోకులను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పూజారి కుమారస్వామి,మిట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు అధ్యక్షునిగా ప్రవీణ్

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రానికి చెందిన ఎలిజాల ప్రవీణ్‌ను మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.హైదరాబాదులో మాలమహానాడుసంఘం జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎలిజాల ప్రవీణ్‌కు మాల మహానాడు తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ సోమవారం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



డాక్టరేట్ పట్టా అందుకున్న మధుసూధన్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఎస్‌జేజేటీ విశ్వవిద్యాలయం, రాజస్థాన్ సోమవారం నిర్వహించిన 11వ స్నాతకోత్సవంలో భాగంగా ప్రిన్స్‌టన్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఘట్కేసర్,మేడ్చల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎలిమినేటి మధుసుధన్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.కాగా అతను యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, గౌస్‌నగర్ గ్రామానికి చెందిన వ్యక్తి డాక్టరేట్ అందుకుపోవడం పట్ల గ్రామస్తులు హర్షం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒరిస్సా గవర్నర్ ప్రొఫెసర్ గణేష్‌లాల్, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వినోద్ టిబ్రివాల హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్స్‌టన్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మెన్ డాక్టర్ ప్రభాకర్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్‌కే.సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ హరికిరణ్, కళాశాల బృందం మిత్రులు, కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.



'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరుటౌన్ : ప్రతిఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ అన్నారు. పురపాలక సంఘంలో సోమవారం స్థానిక గెస్ట్‌హౌస్‌లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని,కాబట్టి అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అందరికీ ఉచితంగా ఈ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. వైద్యాధికారులు ఇతర సిబ్బంది సహకరించి ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దిగ్విజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు సంఘ భూపతి, బేతి రాములు,గుత్త సమంతరెడ్డి, జిల్లా డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్, గుజ్జ అశోక్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్

చౌటుప్పల్‌రూరల్: మండలంలోని లక్కారం ప్రభుత్వ మోడల్ స్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడినట్టు ప్రిన్సిపాల్ కే.దీప తెలిపారు.6వ తరగతిలో 100సీట్లు,7నుండి పదవ తరగతిలలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఈ నెల15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ



బీఆర్ఎస్ 9 ఏండ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధికి చేసిందేమీ లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.సోమవారం వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ భారత్ జోడో యాత్ర సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.తొమ్మిది ఏండ్ల పాలనలో సీఎం కేసీఆర్ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు.నాలుగు ఏండ్లైనా రైతు రుణమాఫీ చేయలేదని, ఉద్యోగ నోటిఫికేషన్ ఒక ఎన్నికల స్టంట్ అన్నారు.రైతుబంధుతో రైతులకు లాభం లేదన్నారు.మద్దతు ధర పెంచితే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ పెద్దలకు లాభం చేకూర్చిందన్నారు.పేద రైతులకు ధరణితో న్యాయం జరగడం లేదన్నారు.తెలంగాణలో ఏమీ చేయలేని సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌తో దేశ రాజకీయాలలో ఏం చేస్తారన్నారు. బీబీనగర్ లోని నిమ్స్ కాంగ్రెస్ పార్టీ హయంలో కట్టించడం జరిగిందని నేడు ఎయిమ్స్‌గా మారినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సరైన సదుపాయం కల్పించకపోవడంతో పేద ప్రజలకు వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం లేదన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, నూతి రమేష్, తుమ్మల యుగంధర్‌రెడ్డి, గుండు దానయ్య, వాకిటి పద్మా అనంతరెడ్డి, తుమ్మల నర్సయ్య, పల్సం సతీష్, బాతరాజు ఉమా బాలనర్సింహ, కుంభం వెంకట్‌పాపిరెడ్డి, గంగాపురం దైవాదినం, పులిపలుపుల రాములు, ఎండి సలీం, గూడూరు వెంకటరెడ్డి, వంగాల అశోక్, బెలిదే నాగేశ్వర్, బద్దం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ్, బత్తిని పాండు, కొండూరు సాయి, కాసుల వెంకటేశం, ఎలిమినేటి సురేష్, సయ్యద్ బాబా, కీర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ఇబ్బందిగా మార్కెట్

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని చీకటిమామిడి గ్రామంలో వారం అంగడి వాహనదారులకు తలనొప్పి తెచ్చిపెడు తోంది.నాలుగు రోడ్లను కలుపుకునే ప్రధాన చౌరస్తాలో సంత ఏర్పాటు చేయడంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాల వద్ద జనం గుంపులు గుంపులుగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.ముఖ్యంగా భువనగిరి, యాదగిరిగుట్ట,హైదరాబాద్, మూడు చింతలపల్లికి వెళ్లే నాలుగు రోడ్లను కలుపుకుని ప్రధాన చౌరస్తాగా ఏర్పడి నిత్యం రద్దీగానే ఉంటుంది.భారీ వాహనాలు నిత్యం ప్రయనిస్తూనే ఉంటాయి. ఇవే కాకుండా ఇటుక బట్టీలు,క్రషర్ మిల్లుల నుండి వచ్చే టిప్పర్ లారీలు కూడా అధిక స్పీడ్‌తో వచ్చి వెళ్తూ ఉంటాయి.ప్రతి సోమవారం రోడ్డుకిరువైపులా అంగడిని నిర్వహిస్తుండడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని తలబాదుకుంటున్నారు. సోమవారం వచ్చిందంటూ చాలు ఇక వాహనదారులకు చుక్కలే.రోడ్లపై గుంపులు గుంపులుగా జనాలు చేరి కొనుగోళ్లు చేస్తుండడంతో మార్కెట్ అంతా సందడిగా మారి వచ్చి పోయే వాహనాలకు అడ్డుగా వస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది.వాహనదారులకు దారి వదిలి సంతను ఏర్పాటు చేసుకోవాలని లేదా మార్కెట్‌ను మరో చోటుకు మార్చాలని వాహనదారులు కోరుతున్నారు.

'ప్రెసిడెన్సీ'లో వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళశాలలో సోమవారం ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రెసిడెన్సీ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఎంతో క్రమ శిక్షణతో ఉంటారన్నారు .పాఠశాలలో చదివే విద్యార్థులు ఎంబీబీఎస్‌లో కానీ, ఇంజనీర్‌లోగానీ ఐఐటీగానీ, ఇతర ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ప్రెసిడెన్సీ విద్యాసంస్థల చైర్మెన్‌తీగల జయలక్ష్మీ మాట్లాడుతూ కరోనా తర్వాత ఇంత పెద్దఎత్తున వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ ఫౌండర్ సీతారామానుజన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి మంచి క్రమశిక్షణ అలవర్చుకొని చదువుల్లో ముందుండి పేరుకు తగ్గట్టు అకాడమిక్ హైట్స్‌లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు.విద్యార్థులు ఆకట్టుకునే విద్య బోధన చేయడం ద్వారా వారిలో మానసికస్థాయికి పెంపొందించుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, దిడ్డి బాలాజీ, పాఠశాల డైరెక్టర్ మణిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-గుండాల



ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు,అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని టెస్కాబ్ వైస్‌చైర్మెన్,ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.యాదగిరిగుట్టలోని గొంగిడి నివాసంలో గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పానుగంటి సామ్యూల్, ఏసురత్నం, జీవరత్నం,మాజీ మండల సమాఖ్య అధ్యక్షురాలు పానుగంటి జయమ్మ,యువ నాయకులు పానుగంటిసాల్మన్, విజయ్, రూపస్,బోయిన మహేష్,కల్లెపు లక్ష్మయ్య,గూడెం నర్సయ్య, సింగారం నాగరాజుతో పాటు సుమారు 100 మందికి గొంగిడి మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,మండలఅధ్యక్షుడు ఎండీ ఖలీల్, వైస్ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మెన్ మూగల శ్రీనివాస్ సర్పంచులు దుంపల శ్రీనివాస్,దార సైదులు, నాయకులు మందడిరావ ఝృష్ణారెడ్డి,సంగి వేణుగోపాల్,కోలుకొండ రాములు, అనంతుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను ఖండించాలి



నవతెలంగాణ-గుండాల

జర్నలిస్టులపై దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని అక్రమ కేసులను సంహరించుకోవాలని టీఎస్‌యూ వ్యవస్థాపక అధ్యక్షుడు, అడ్వకేట్ పర్రెపాటి యుగంధర్ అన్నారు.మోత్కూరు నవతెలంగాణ రిపోర్టర్ యాదగిరిపై దాడి చేసిన్ ఘటనను ఖండిస్తూ ఆదివారం రిపోర్టర్ యాదగిరిని, కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మెన్ భర్త వర్సెస్ మున్సిపల్ కౌన్సిలర్లు అనే వార్త రాసిన విషయంలో యాదగిరిపై జరిగిన దాడిని సామాజిక చైతన్యం కలిగిన వారిగా తీవ్రంగా ఖండించారు. అక్రమంగా పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును పోలీస్ డిపార్ట్మెంట్ మరోసారి విచారణ జరపాలని కోరారు. రాసిన వార్త తప్పయితే దానిని ఖండించాలే తప్ప రిపోర్టర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.మీ రాజకీయ ప్రయోజనాల కోసం మాదిగ బిడ్డలను వాడుకొని మాదిగలంటే నియోజకవర్గంలో రౌడీలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు .ఇలాంటి నీచమైన రాజకీయాలను మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జక్కుల రాముయాదవ్, మోత్కూరు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మందుల సురేష్, కమ్మంపాటికుమార్, పోచంసోమయ్య, సజ్జనం మనోహర్, దర్శనాల సతీష్, ఆకుల నరేష్‌యాదవ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి



ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న 18 విద్యాసంస్థలకు అంతర్ కళాశాల క్రీడాపోటీలు స్థానిక శ్రీ లక్ష్మీనర్సింహస్వామి డిగ్రీ కళాశాలలో మాజీ టెస్ట్ క్రికెటర్, ఎంవీ నర్సింహారావు ప్రారంభించారు.ముందుగా ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం క్రీడాజెండా ఎగురవేసి జ్యోతిప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొంటూ తాము తమ శక్తి సామర్థ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలన్నారు.తద్వారా తమ వ్యక్తిగత, శారీరక దారుఢ్యంతో పాటుగా స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు.గెలుపోటములను తట్టుకునే స్థోమతలను పెంచుకుంటారని, తదనుగుణంగా ఈ ఆటలలో ప్రతి విద్యార్థి పాల్గొని తమవంతుగా తమ సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్స్ కోఆర్డినేటర్ హరినారాయణ, కళాశాల కార్యదర్శి రావి సుభేష్‌రెడ్డి, ఎగ్జిబిషన్ సొసైటీ క్రీడలఅడ్వయిజర్ మంజీత్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ టీఎస్.వంశీతిలక్, అనురాగ్‌మిశ్రా, జాయింట్ కన్వీనర్ వనంవరుణ్, హిందూ పత్రిక చీఫ్ రిపోర్టర్ స్వరూప్ ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్, ఫిజికల్ డైరెక్టర్ బి.పాండురంగం,డాక్టర్ కెప్టెన్ బి.జగన్నాథ్, కె.కృష్ణయ్య, కోఆర్డినేటర్ పి.బాల్‌రెడ్డి, జి.స్నేహలత, ఎన్.సుధా, కనక బాలరాజు, సాదు రామకృష్ణ పాల్గొన్నారు.

12న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్

నవతెలంగాణ-గుండాల



మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 12వ తేదీ ఆదివారం 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్‌లో జరుగబోయే 10వ తరగతి వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా తమసంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు.మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులందరూ హాజరు కావాలన్నారు.విద్యార్థుల భవిష్యత్ అవసరాల నిమిత్తం తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సతీష్,సైదులు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఆరాధ్య దైవమైన సమ్మక్క సారక్క ఆశీర్వాదంతో ప్రారంభించనున్న హాత్‌సే హత్ జోడో పాదయాత్రకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ రేవంత్‌రెడ్డికి ములుగుకు వెళ్తున్న సందర్భంగా భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం బైపాస్ చౌరస్తా వద్ద ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షులు సంపతన్న, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు దండు నరేష్ ఘనంగా స్వాగతం పలికారు. శాలువా, పూలమాలతో సన్మానించారు.భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ అలాగే సింగన్నగూడెంలో హాత్ సే హాత్ ప్రజల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ చేసినటువంటి అభివృద్ధి పనుల గురించి చెప్పారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొల్లూరిరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైశెట్టి రవి, నాయకులు బింగి నరేష్, దర్గాయి దేవేందర్, జానిసాయి, విశాల్, యాట రమేశ్, రవి, శేఖర్ పిట్టల వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్రకు సంబంధించి మేడారం బయలుదేరిన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి మండలకేంద్రంలో హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఘన స్వాగతం పలికారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అని దీమా వ్యక్తం చేశారు.కార్యకర్తలు రేవంత్‌రెడ్డికి జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిరిగిరి విద్యాసాగర్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

- గ్రామపంచాయతీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాదయాత్ర ఫిబ్రవరి 12 రోజున జనగామ జిల్లాలో పాలకుర్తిలో ప్రారంభమై ఫిబ్రవరి 28న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కొనసాగి ఇందిరాపార్క్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.కనీస వేతనం రూ.26000 పర్మినెంట్ వేతనం పెంపు మల్టీపర్పస్ విధానం రద్దు,కారోబార్, బిల్‌కలెక్టర్ స్టేటస్ ఇవ్వాలని కోరారు.



జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఈ నెల 12న ఆదివారం వలిగొండ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగబోయే 10 వ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కళాశాల అధ్యక్షులు సందీప్‌రెడ్డికోరారు. సోమవారం మండలకేంద్రంలోని తెలంగాణమోడల్ స్కూల్‌లో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చేగూరిలక్ష్మణ్, రాకేష్, మణికంఠ, మనోజ్ నేహా, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అత్యవసర సేవలు 108లో ఈఎంటీ, పైలట్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు ఈఎమ్‌టీ సైన్స్ గ్రూప్‌లో డిగ్రీ(డిప్లొమా ఇన్ ఈఎంటీ) బీఎస్సీ (పీసీబీ),బీఎస్సీనర్సింగ్, జీఎన్ఎం, బీ ఫార్మా డీఫార్మా,ఇతర పారామెడికల్ కోర్సు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు.వయస్సు 30 ఏండ్లలోపు ఉండాలని పేర్కొన్నారు.పైలట్ పోస్టుకు పదవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు.వయస్సు 35 ఏండ్లలోపు ఉండాలన్నారు.హెవీ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జ్ అవసరమని తెలిపారు.పైన తెలుపబడిన అర్హతలు ఉండి ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 09-02-2023 రోజున వెటర్నరీ హాస్పిటల్ మీటింగ్‌హాల్ తాతానాగర్ భువనగిరి జిల్లా కార్యాలయంలో 8008935522, 9948538540 సంప్రదించాలని కోరారు.

జిల్లా వైద్యశాలలో వసతులు కల్పించాలని వినతి

భువనగిరి: జిల్లా వైద్యశాలలో సదుపాయాలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును బీఆర్ఎస్ భువనగిరి నాయకులు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఎంఆర్ఐ,సిటీస్కాన్ లేక పెద్ద ప్రజలు అర్వ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొందరు వైద్యులు ప్రయివేట్ వారితో ములాఖత్ అయి ప్రయివేట్ వైద్యశాలలకు పంపుతున్నారన్నారు .పేదప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీల ఆత్మగౌరవం దెబ్బతీసిన బడ్జెట్

భువనగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.2,90,396 కోట్లలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బిచ్చం వేసినట్లుగా కేవలం రూ.6220 కోట్ల కేటాయించడం సిగ్గుచేటని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ విమర్శించారు.సోమవారం బడ్జెట్‌లో బీసీలకు అధికనిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.సర్కారు కేటాయించిన నిధులతో బీసీలకు చాయ్, బిస్కెట్లు గిట్ల రావన్నారు.90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు బడ్జెట్లో 50శాతం నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో భూక్యా బాలాజీనాయక్, నరాల సాయికుమార్‌యాదవ్, ముదిగొండ అరుణ్‌కుమార్, మానస, అరుణ, విజయలక్ష్మీ మహేష్, వల్లాల రాజ్‌కుమార్, వినయ్, సురేందర్ పాల్గొన్నారు.



జనసేన పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా

- ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మేకల సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నియోజకవర్గంలో జనసేన పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని జనసేన పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మేకల సతీష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి పట్టణంలో జనసేన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎలక్షన్‌లో తెలంగాణలో జనసేన పార్టీ తప్పకుండా పోటీ చేయడం జరుగుతుందని, తాను ఈసారి కోదాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతానని తెలిపారు. త్వరలోనే పాదయాత్ర కూడా మొదలుపెడతామని, అనంతరం నియోజకవర్గస్థాయిలో గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. త్వరలో కోదాడలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో బహిరంగ సభ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ఎంపీగా పోటీ చేసిన అనుభవం ఉందని కోదాడలో అత్యధికంగా ఓట్లు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అందే శ్రీను, కోదాడ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, కోటిపల్లి శివాజీ, విద్యార్థి విభాగ నాయకులు మనోజ్‌కుమార్, పూర్ణచంద్రరావు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ రహదారుల దిగ్బంధనం

నవతెలంగాణ-చివ్వెంల

ఈ నెల 13 న జరిగే జాతీయ రహదారుల దిగ్బంధనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పీ)ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం మండలపరిధిలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించి మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 13వ తేదీన హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవే 65 రోడ్డునువేలాది మందితో దిగ్బంధం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇనుముల నర్సయ్య, యడవెల్లి సోమశేఖర్, మొలుగురి వెంకన్న,మండల ఇన్‌చార్జి బొడ్డు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో దళితబంధుకు నిధులు కేటాయించడం హర్షనీయం

నవతెలంగాణ-నాగారం

అసెంబ్లీలో బడ్జెట్‌లో భాగంగా దళిత బంధుకు 17,700 వేల కోట్ల రూపాయలు సీఎం కేసీఆర్ కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు చిప్పలపల్లి బాలస్వామి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలుస్తుందన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

నవతెలంగాణ-మోత్కూర్

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని, కరాటే నేర్చుకోవడం ద్వారా శారీరక ధారుఢ్యం, క్రమశిక్షణ అలవడుతుందని ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, జూడో జిల్లా కార్యదర్శి పి.బాలరాజు అన్నారు.యాదాద్రి జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో మోత్కూరు సాయిచైతన్య హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి జూడో పోటీలను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు.



రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.వివిధ విభాగాల్లో వైష్ణవి, జె.నవ్యశ్రీ, ఎం.సిరివెన్నెల, ఎ. ధనుష్య, కె.మోక్షజ్ఞ, ఇ.అఖిల్ తేజ, ఎం. భరత్, ఎం.సాయి కుమార్, ఎండి.ఇషాన్, బి.రాజ్ కిరణ్, కె.సాయి గణేష్, కె. కార్తీక్, జె.శివకుమార్, కె. నందకిషోర్, ఆర్. శ్రీకాంత్, జె. దీపిక, ఎం.దుర్గాప్రసన్న, ఎ. వెన్నెల, ఇ.శృతి, వి.అరుణ్, బి.జస్వంత్, యు.మత్స్యగిరి, కె. సాయికృష్ణ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి ఈనెల 7, 8 తేదీల్లో కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని జూడో కోచ్ అన్నెపు వెంకట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ బి.రవీందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బుజిలాపురం మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, కనుకు రాజు, కె.సోమరాజు, రమేష్, పి.నిఖిల్, ఎస్.శివాని తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు కావలెను

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాలియేటివ్ కేర్ సెంటర్, చౌటుప్పల్, బస్తీ దవాఖానాలు '03' భువనగిరి నందు, కాంట్రాక్టు ప్రాతి పదికన పని చేయుటకు ఎంబీబీఎస్ అర్హత వాక్ ఇన్ ఇంటర్వ్యూ ప్రాతిపదికన నియామకాలు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మల్లికార్జున్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లేస్‌మెంట్ ప్రతిపాదికన ఎంపిక పద్ధతి పాటించి నియామకాలు జరుపబడునన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ 10 లోపు మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులు సమర్పించగలరని కోరారు.దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

యోగా పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన హరీశ్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 5న కూకట్‌పల్లిలోని శ్రీ వేణుగోపాల దేవస్థానం, ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి పాలకుర్ల హరీశ్ పాల్గొని ప్రతిభ కనబర్చి, స్వర్ణ పతకం సాధించాడు.సోమవారం హరీశ్‌ను కళాశాల చైర్మెన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యం

- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

నవతెలంగాణ-తుంగతుర్తి

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.సోమవారం నియోజకవర్గ స్థాయిలో మండల కేంద్రంలో చేపట్టిన హాత్ సే హాత్ జూడో అభియాన్ పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందనే విషయాన్ని ప్రతి ఇంటికి వెళ్లి వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసు కుంటామన్నారు.తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రావడం కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు కొనసాగింపుగా ఈ యాత్ర చేపట్టామన్నారు.2003లో వైఎస్సార్ చేపట్టిన పాదయాత్రతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం 2023లో చేపడుతున్న పాదయాత్రతో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్యమన్నారు.కేసీఆర్ ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చలేదని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి నేటికీ ఏండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో అవినీతి పెరిగిపోయిందన్నారు.దళితబంధు పథకంలో ఒక్కొక్కరి వద్ద నుండి మూడు లక్షల పైగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ సర్పంచులను, కార్యకర్తలను వేధిస్తున్నారన్నారు.గులాబీ కండువా కప్పుకుంటేనే దళిత బంధు పథకం ఇస్తామని ఆశపెడుతూ బలవంతంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నారన్నారు.కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ఎస్సారెస్పీ కాల్వలను ఈ నియోజకవర్గానికి తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు.స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నాడని ఆరోపించారు.ఎమ్మెల్యే అవినీతి, ఇసుక దందా, దళితబంధు పథకంలో అవినీతితో ాటు రూ.100 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని విమర్శించారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి డజన్‌కు పైగా ఎమ్మెల్యే పోటీకి సిద్ధంగా ఉన్నారన్నారు.అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ నాయకులు మనస్పర్ధలు వీడి కలిసికట్టుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర కన్వీనర్ గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం,రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి,డాక్టర్ వడ్డేపల్లి రవి, ఎన్ఎస్‌యూఐ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, వేల్పుల రమేష్, దొంగరి గోవర్ధన్, కొండ రాజు, పెద్దబోయినఅజయ్,ఉప్పుల రాంబాబుతో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే వివాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ

శంకర్‌నాయక్ వర్గం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వల్లనే వివాదం తలెత్తిందని బీఎల్ఆర్ వర్గం నాయకులు చిలుకూరు బాలకృష్ణ, నూకల వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక రాజీవ్ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం హాత్ సే హాత్ అభియాన్ కార్యక్రమాలకు సరియైన సమాచారం ఇవ్వకుండా రకరకాలుగా సమాచారం ఇవ్వడంతో కార్యకర్తలు అయోమయానికి గురై డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌ని నిలదీసినట్టు తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నించగా శంకర్‌నాయక్ వర్గం వారు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో గొడవ జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జానీ, రామకృష్ణ, శేఖర్‌రెడ్డి, ఇమ్రాన్, అజార్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

సహకరించకపోగా... వివాదం చేశారు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా కార్యక్రమం చేస్తే బీఎల్ఆర్ వర్గం సహకరించకపోగా వివాదాన్ని సృష్టించారని డీసీసీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమం చేయమని చెప్పిన బీఎల్ఆర్ వర్గం సహకరించకుండా ప్రతి విషయంలోనూ వివాదం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం ఎల్ఐసీ వద్ద జరిగిన ధర్నాకు రావాలని ముందుగా సమాచారం ఇచ్చారని అయినా రాకుండా కాంగ్రెస్ కార్యాలయంలో వివాదం సృష్టించారని తెలిపారు. వివాదం వద్దని, సహకరించాలని చేతులు పట్టుకున్న వినలేదని తెలిపారు. కార్యకర్తల మధ్య వివాదం అయ్యే విధంగా వ్యవహరించారని చెప్పారు. వివాదం జరగడం బాధాకరమని ఈ విషయంపై అధిష్టానంకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వ్యక్తి కోసం కాకుండా పార్టీ కోసం పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ నెహ్రూ నాయక్, లింగ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏమీ చేయకపోవడమే సంక్షేమమా ?

నవతెలంగాణ-ఆలేరురూరల్

కలుగీత కార్మికులకు వృత్తి పన్ను రద్దు చేశాం, పెన్షన్ ఎగ్జిబిషన్ ఇస్తున్నామని చెప్పిన ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో ఏమైనా రుణాలు ఇచ్చారా ఆర్థిక మంత్రి హరీష్‌రావు అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుపటి వెంకటేష్ ప్రశ్నించారు. సోమవారం మండలంలోని తూర్పుగూడెంలో మాట్లాడుతూ సంఘానికి రూ.100 కోట్లు ఇస్తామని ప్రకటించారు కదా అవి ఇచ్చారా అని ప్రశ్నించారు.గీత కార్మికులకు సంక్షేమ కోసం కృషి చేస్తున్నా మంటున్నారు. కదా ఏమి చేయకపోవడమే సంక్షేమమా అనేది మంత్రి సమాధానం చెప్పాలన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు అయిన కార్పొరేషన్‌కు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని ఆధునీకరించి అభివృద్ధి చేయాలన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు స్టడీబుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రోత్సహిస్తూ సబ్‌ఇన్‌స్పెక్టర్ గోసుల ఉదయ్‌భాస్కర్ సోమవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్‌బుక్స్ అందరికీ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించినట్లయితే ఎక్కువ బహుమతులు అందజేయడానికి కృషి చేస్తామన్నారు.గ్రామస్తులు ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలరామన్న, ఎస్ఎంసీచైర్మెన్ ముదిగొండ జహంగీర్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు రవీంద్రాచారి, శ్రీనివాస్,సైదయ్య, సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, లింగయ్య, వార్డుసభ్యులు చింతగింజ నర్సింహులు, ఏసు రిషి తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ యం.రాజేష్ చంద్రజోన్‌ని మర్యాదపూర్వకంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బర్రె సుదర్శన్, కంచనపల్లి నర్సింగారావు, రాజన్‌నాయక్, భాస్కర్‌గౌడ్, దాసరి తిరుమలేశ్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ సంబంధించిన పీఓఏ యాక్టు చట్టం సక్రమంగా అమలుపరుస్తు,రాబోయే విజిలెన్స్ కమిటి సమావేశానికి తప్పక హాజరవుతానన్నారు.ఇతర శాంతిభద్రతలు చట్టపరంగా అమలుపరుస్తానని తెలిపారు.

అంకెల గారడిగా రాష్ట్ర బడ్జెట్

నవతెలంగాణ-అడ్డగుడూర్

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలగారడిగా ఉందని, విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్ అన్నారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రబడ్జెట్లోఓ విద్యారంగానికి కేవలం 6.8 శాతం నిధులు కేటాయించడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు.గతంలో భారత విద్యార్థి ఫెడరేషన్‌గా అనేకసార్లు విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అనేక ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకొస్తే పేదల జీవితాలలో మార్పు

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలో కేంద్రంలోని పేదల జీవితాలలో మార్పు రావాలన్నా, ప్రజా సంక్షేమం జరగాలన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ అన్నారు. టీపీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో సందేశాన్ని గ్రామ గ్రామాన గడపగడపకు చేర్చడంలో భాగంగా సోమవారం మండలంలోని మండలంలోని బాచుపల్లి, తుర్కపల్లి, సూరారం గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను దైద రవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్ జూడో యాత్ర కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీనివాస్‌రెడ్డి, పున్న రమేష్, కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేశం, దుబ్బాక గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్, తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింహ, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు సైదులు, జాన్ రెడ్డి, హరిప్రసాద్, చిట్టిమల్ల యాదయ్య, జగదీష్, వెంకటేష్, జాలకంటి నర్సింహ, నగేష్, రాము, నవీన్, వెంకటాచారి, గంగరాజు, మహేష్, స్వామి, నాగరాజు, హేమలత, కిరణ్, సత్యం, రాజు, యం.డి యూసుఫ్, వంబరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో...

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర సందేశానికి గ్రామ గ్రామాన చేరేందుకు టీపీసీసీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య పిలుపుమేరకు హాత్ సే హాత్ జోడోయాత్ర నిర్నేముల గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండలనాయకులు అయ్యాడపు నర్సిరెడ్డి, మొహమ్మద్ అజాజ్, గురుకు శివ, నోముల లింగస్వామి, మహేశ్వరం అశోక్, నిర్నేముల గ్రామ కాంగ్రెస్ శాఖ కార్యదర్శి పెరుమాళ్ల నవీన్‌కుమార్, నోముల నారాయణ, నాగటి మారయ్య, మల్లేష్, భీమ లింగయ్య, అనిత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని బీఎన్‌తిమ్మాపురం గ్రామానికి చెంది ఉండి, 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు తమకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలాసత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేసి ప్లాట్లు కేటాయించాలని కోరారు. బస్వాపురం రిజర్వాయర్‌కింద తమ భూములు, కులవృత్తులు, ఇండ్లు కోల్పోతున్నామన్నారు. ఇంతకుముందు అధికారులు 18 ఏండ్లకు రెండుమూడు రోజులు తక్కువ ఉన్నా నమోదు చేసుకోలేదన్నారు. కానీ 18 ఏండ్లు నిండిన యువత 200 మంది వరకు ఉన్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఎన్‌తిమ్మాపురం గ్రామస్తులు ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సిలివేరు జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో జ్యోతి అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ.3 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్‌కుమార్, కంకాల హరీష్, నాయకులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-దేవరకొండ

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ టీచర్స్, ఆయాల వేతనాలు పెంచాలని ఏ ఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో జరిగే ధర్నాకు బయలుదేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పని భారం పెరుగుతుందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న పర్మినెంట్ కు నోచుకోకుండా, గౌరవ వేతనంతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. వెంటనే కనీస వేతనం రూ. 26, వేలు ఇవ్వాలని, గ్యాస్ బిల్లులు చెల్లించాలని, గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న టీఏ, డీఏ బిల్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. మణెమ్మ, ఐ. అరుణ, శ్రీదేవి, లావణ్య, జయలక్ష్మి, నాగమణి, సత్య జ్యోతి, భారతి, సరోజ, స్వార్తి, చంద్రకళ, సుశీల, పద్మ, సునంద, సుశీల, శోభ, లక్ష్మమ్మ, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లసింగారం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు నిర్వర్తించారు. కలెక్టర్‌గా ఆధిత్య, డీఈఓగా అభినవ్, డిప్యూటీ డీఈఓగా అశ్విత, ఎంపీడీఓగా అఖిల్, ఎంఈఓగా తులసి, హెచ్‌ఎంగా దీక్షిత, మరికొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మీస్వామిగౌడ్, హెచ్‌ఎం కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహాగౌడ్, ఉపాధ్యాయులు రేగట్ల రాజిరెడ్డి, సుర్వి కీర్తి, పద్మజ, ఉమ, ఎస్ఎంసీ చైర్మెన్ జంపాల కవిత, మాజీ ఎంపీటీసీ మండారి మార్కు, సాలమ్మ, కవిత, సునీత, పారిజాత, మహేశ్వరి, పూలమ్మ పాల్గొన్నారు.





తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఉద్యమ కెరటాలు సినిమా

నవతెలంగాణ-సూర్యాపేట

మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖదర్శకుడు పిడమర్తి రవి నిర్మాణంలో తెరకెక్కనున్న ఉద్యమ కెరటాలు సినిమా పోస్టర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ మేరకు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సినీ హీరో, దర్శకుడు, సినీ యూనిట్ సభ్యుల నడుమ మంత్రి పోస్టర్‌ను రిలీజ్ చేసి చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సందీప్‌యాదవ్ హీరోగా వస్తున్న ఈ మూవీ షూటింగ్ షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, హీరో సందీప్, దర్శకుడు పిడమర్తి రవి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, వట్టె గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డకు అండగా కళ్యాణలక్ష్మీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేదింటి ఆడబిడ్డగా అండగా కళ్యాణలక్ష్మీ పథకాన్ని సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టారని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని ఒకటో వార్డులో లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ సునీత,బి. రాములు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ రియాజ్, పుట్ట మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పి.వెంకటేష్,బి.బాలస్వామి,మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడో పాదయాత్ర

నవతెలంగాణ-దేవరకొండ

రేపటినుండి దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర చేపట్టనున్నట్లు మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గంలో బుధవారం నుండి యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు చందంపేట మండలం తేల్ దేవరపల్లిలోని మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గడప గడప తిరుగుతూ పాత తెల్దేవరపల్లి, మూత్య తండా, నక్కలగండి తండాలో పాదయాత్ర నిర్వహించిన అనంతరం కోరుట్ల స్టేజి దగ్గర శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం దగ్గర ముగుస్తుందన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అత్యధికంగా పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బడ్జెట్‌లో బుద్ధవనం గూర్చి ప్రస్తావించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆర్థిక మంత్రి టీ.హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తావన ఉండడంపై బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ ప్రసంగంలో బుద్ధవనంపై ప్రత్యేకంగా ప్రస్తావించడంపై ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, ఆర్థిక మంత్రి హరీష్‌రావులకు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని వినతి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌ను తొలగించి రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని అఖిలపక్షం నాయకులు సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, మున్సిపాలిటీకి రావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరారు. మోత్కూర్‌లో వివిధ చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్నా పట్టించుకోవడం లేదని, ప్రజలు వివిధ సమస్యలపై సరైన అవగాహన లేక కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రజలు, నాయకులు ఏదైన సమస్యను రెగ్యులర్ కమిషర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని తెలిపారు. వెంటనే రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలని, లేనిపక్షంలో రాస్తారోకో, కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బస్వాపురం గ్రామంలో ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజుల-శ్రీశైలం,గ్రామ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య, బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు ఎనబోయిన సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ,వార్డు సభ్యులు ఉడుత సాయిబాబు,దూసరి శ్రావణిమహేష్,రాసాలనర్సింహ,ఉడుత సువర్ణ-సత్యనారాయణ,కోఆప్షన్ సభ్యులు అన్నంపట్ల మొగులయ్య, పంచాయతీ కార్యదర్శి రాంబాబు,బొల్లేపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ యామిని, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి కల్యాణం

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం ఆదివారం రాత్రి 9గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకస్వాములు వేదమంత్రాలతో కల్యాణం నిర్వహించారు. సుమారుగా 270 మంది దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణచందర్, మాజీ సర్పంచ్ కళ్లెం బాలనర్సయ్య, మాజీ ఎంపీటీసీసాల్మ హనుమంతునాయక్, మాజీ ఉపసర్పంచ్ మేకల బాలనర్సింహ,బొజ్జ ఎల్లేష్, దాసరి శ్రీనివాస్,కాయతి వెంకట్‌రెడ్డి, ఆకులనర్సింహారావు,యాదగిరిగుట్ట ఆలయ ఏఈఓ రమేష్‌బాబు,సూపరింటెండెంట్ రామారావునాయక్, అర్చకులు పాల్గొన్నారు.

సమ్మక్క సారక్క జాతరకు భారీగా భక్తులు

- **రెండవ రోజు దర్శించుకున్న 10వేల మందిభక్తులు**


నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కుంకుడు చెట్ట తండా పంచాయతీలోని నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై పొట్టిచెలిమ వద్ద వెలసిన సమ్మక్క సారక్క జాతరకు సోమవారం రెండవ రోజు భక్తులు భారీగా తరలి వచ్చారు. నాగార్జున సాగర్ దేవరకొండ నియోజక వర్గాలనుంచి ప్రజలు తరలి వచ్చారు. జిల్లాలో నలుమూలాల నుంచి భక్తులు వచ్చి ముడుపులు మొక్కులు చెల్లిస్తున్నారు. పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ కొలువైన పొట్టిచెలిమ భక్తులతో కళకళ లాడుతోంది. రెండవ రోజు సోమవారం కూడా అన్న దానం ఏర్పాటు చేసినట్లు ఆలయ అధ్యక్షులు గుంజ అంజమ్మ, ఆర్గనైజర్ కృష్ణంరాజు, కార్యదర్శి లక్ష్మి తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరంలోగా అంగన్‌వాడీ భవనం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీచరణ్‌ను సర్పంచ్ వీసం బాబు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి సోమవారం కలిశారు. ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు నూతన అంగన్‌వాడీ భవనాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోపు నిర్మించి ఇస్తానని శ్రీ చరణ్ హామీ ఇచ్చారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ గౌడ్, ఉప సర్పంచ్ మెట్టు పరవేష్, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు ముద్దం యాదమ్మ , మెట్టు వెంకటేష్ , మేడి రాజ్‌కుమార్, మేడి సంతోష లింగస్వామి, బాతరాజు శిల్ప గోపాల్, ఎస్ఎంసీ వైస్ చైర్మెన్ బండారు ప్రభాకర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ సింగిరెడ్డి పరమేశ్వరి, బండారు మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మండలపురం గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోరెడ్డి కరుణాకర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు, తీగల మరియమ్మ, తీగల సైదమ్మ వల్లందాస్ కృష్ణమ్మ, తీగల శ్రీనుకు రూ. 3 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజీఆర్ అనుచరుడు దండి రఘు, సాయి, రాజు, అనిల్, శంకర్, మహేష్, సాయి తేజ, భరత్, నరేందర్, దేవేందర్, మహేందర్ పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడో యాత్రను ప్రారంభించిన సాగర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల పరిధిలోని చిల్లపురం గ్రామంలో హత్ సే హత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్రిష్ణ నాయక్, గౌరవ సలహాదారు శాగం పెద్దిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని శేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుముల అంజి, ఉపాధ్యక్షులు లాలునాయక్, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, పాండునాయక్, దావీదు, లక్ష్మణ నాయక్, బాలు నాయక్, వెంకటేశ్వర్లు శ్రీను, కమ్మంపాటి బిక్షం, చిల్లపురం గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు చెక్కుల అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పట్టణ కేంద్రంలోని ఎంఎన్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్టు తహశీల్దార్ శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందిస్తారని, ఉదయం 11 గంటల వరకు లబ్ధిదారులు హాజరై చెక్కులను తీసుకోవాలని సూచించారు.

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

ఎల్ హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సక్రునాయక్

నవతెలంగాణ-పెద్దవూర

అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని, లాఠీలు విరిగినా..తూటాలు పేలినా పోరుబాట వదలమని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ అన్నారు. సోమవారం గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ చలో అసెంబ్లీ పిలుపు మేరకు వెళ్ళనీయకుండా రాత్రికి రాత్రే అరెస్టులు చెయడం నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఎంత నిర్బంధం చేసి నియంతల మారిన పోరుబాట విడువమని అడుగు వేనక్కువేయమని తెలిపారు. గిరిజనుల సంక్షేమ గురించి అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

వైభవంగా లింగమంతుల స్వామి జాతర

డోలు వాయించిన మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలో మర్రిగూడ గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర సోమవారం వైభవంగా ప్రారంభించారు. నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ సంప్రదాయ డోలు వాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవమైన గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పిల్లి రామరాజుయాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదయ్య యాదవ్‌లు గొల్ల గట్టు లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, ఊట్కూరు వెంకటరెడ్డి, మర్రిగూడ గొల్ల గట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర అధ్యక్షులు మర్రి సత్తయ్య యాదవ్, ఉపాధ్యక్షులు దొండ మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్ర యాదయ్య యాదవ్, సహాయ కార్యదర్శి దుబ్బాక నగేష్ యాదవ్, కోశాధికారి కడారి యాదయ్య యాదవ్, ప్రచార కార్యదర్శి కే.శంకర్ యాదవ్, నాయకులు రాములు యాదవ్, మాధవ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

గౌడల ఐక్యతకు పాటు పడాలి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

గౌడల ఐక్యతకు పాటుపడాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుంకరి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ నియోజక వర్గ ఇంచార్జ్ తండు సైదులు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడునాగార్జున సాగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాకునూరి నారాయణ గౌడ్‌లు అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని గౌడ సంఘం నాయకులు గౌడ హాస్టల్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రెండవ సమావేశం వచ్చే ఆదివారం ఏర్పాటు చేయాలని తీర్మాణం చేశారు. ఈ సమావేశం సమన్వయ కర్తలుగా నర్సింగ్ మురళిగౌడ్, బీసీ విద్యార్థి సంగం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్ వ్యవహరించారు.ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా గౌడ సంఘం నాయకులు జక్రిపోతుల రాములు గౌడ్, నర్సింగ్ , మురళీధర్ గౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, సుంకరి బిక్షంగౌడ్, జనగా వెంకన్న గౌడ్, అయితగోని జనార్దన్ గౌడ్,గుండాల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

నవతెలంగాణ-కేతపల్లి

ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని కేతపల్లి శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ అడుగుబెల్లి కేశవరెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని దేవస్థానంలో శివ స్వాములు మహ పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్నయాదవ్, శివాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి పగడాల గంగయ్య, కమిటీ సభ్యులు శివ స్వాములు ఉన్నారు.

నేటి చిత్రం..

మంచు కురిసే వేళలో....

దారులన్నీ మబ్బులో..



అసలే చలికాలం.. ఆపై మంచు కురవడం దారులన్నీ తెల్లని మంచుతో కప్పబడి దారులన్నీ మూసుకుపోయాయి.. ఇది ఎక్కడో కాశ్మీర్, కూల్ మనాలి, మంచు కురిసే ప్రాంతాలు కావండి.! అలా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఇది నార్కట్ పల్లి మండల కేంద్రంలో సోమవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాల వరకు సూర్యుని కిరణాలకు సవాలు వేస్తూ మంచుతో రహదారులు కప్పబడి ఉన్న దృశ్యాలు.

ఎండీ. సాదత్ అలి, నవతెలంగాణ నార్కట్‌పల్లి

దళితుల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-మర్రిగూడ

దళితుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని మర్రిగూడ మండలం నామాపురం గ్రామ ఎంపీటీసీ సరిత నగేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వతంత్ర భారతదేశంలో దళిత జాతి నేటికి వివక్షతకు గురవుతూనే ఉన్నదని పేర్కొన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాలలో దళితుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నదని పేర్కొన్నారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్లో 17,300 కోట్లు దళిత బంధు పథకానికి నిధులు కేటాయించినందుకుముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్నేహితులు, గురువుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006- 2007 సంవత్సరం ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి మూడుదుడ్ల శ్రీనివాస్ మరణించడంతో సోమవారం పూర్వ విద్యార్థులు27 మంది, ఆనాటి గురువులు ముగ్గురు ఒక లక్ష రూపాయల చెక్కును పూర్వ ప్రధానోపాధ్యాయులు కుకడాల గోవర్ధన్, విద్యార్థులు మృతుని భార్య సౌజన్యకు అందజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులు సాయి భారతి జూనియర్ కళాశాల వారు యాభై వేల రూపాయలు, నూతన చిన్ననాటి మిత్రులు 17వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ఆదివాళ్ల వెంకటరాజు, పూర్వ విద్యార్థులు గోలకొండ విజయ్‌కుమార్, కొండకింది వేణుగోపాల్ రెడ్డి, ఉప్పల నాగరాజు, పర్వనబోయిన విజయ్, జల్లెల్ల నాగరాజు, ఉయ్యాల నాగరాజు, ఎండీ. ఇషాక్, బ్రహ్మచారి, పర్వన బోయిన శ్రవణ్, గంజి శ్రీకాంత్, కొండపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గరుఢ వాహన సేవ..

నవతెలంగాణ-నార్కట్ పల్లి

శ్రీవారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలో భాగంగా సోమవారం రాత్రి గరుడ సేవ లో స్వామి వారి ని ఊరేగింపు అంగరంగా వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


క్రీడాకారులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని నాంపల్లి స్పోర్ట్స్ క్లబ్ వారు గత నాలుగు రోజులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి సోమవారం శీల్డులు, నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, ఎస్ కే చాంద్, పానుగంటి వెంకటయ్య, ఎస్ కే టిప్పు సుల్తాన్, ఏదుల్ల యాదగిరి, నాంపల్లి రమేష్, నరందాసు గిరి, క్రీడాకారులు, వీక్షకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేవరకద్ర నియోజకవర్గం ఇన్‌చార్జిగా లక్ష్మి తిరుపతినాయక్

నవతెలంగాణ-డిండి



హత్ సే హత్ జోడో కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం ఇన్‌చార్జిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తనను నియమించినట్టు జరుపుల లక్ష్మి తిరుపతి నాయక్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, ఇంచార్జ్ సురభి, ఖలీద్, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, దేవరకొండ మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో రోడ్డు విస్తరణ, డ్రైనేజి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చండూర్

చండూరు సింగిల్ విండో డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు రూపొందించిన గట్టుప్పల మండల బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్‌ను సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ నామని గోపాల్, గట్టుప్పల సర్పంచ్ ఇడం రోజా, గట్టుప్పల ఎంపీటీసీ-1 అవ్వారి గీత శ్రీనివాస్, బోడిఓగె వెంకటేశం, తేరటుపల్లి సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, ఎం.పీటీసీ గొర్రెగె సత్తయ్య, శివన్నగూడెం సింగిల్ విండో చైర్మెన్ బాలం నరసింహ మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, గట్టుప్పల మండల పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం, తదితరులు పాల్గొన్నారు.

శివునికి కవచం, మకర తోరణం అలంకరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రం లోని 300 సంవత్సరాల క్రితం నాటి శివాలయంలోని స్వామి వారికి కవచం, మకర తోరణం సోమవారం దాతలు సిలివేరు పెద్దయ్య, కురంపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీను, చేయించి అలంకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు మానవ వికాస కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి లోక వెంకట శర్మ, గ్రామ సర్పంచ్ నల్ల యాదయ్య, విజయ రామారావు, పగడాల రఘు, బండి కిషోర్, బోయపల్లి శ్రీరాములు, పగడాల శ్రీశైలం, చెరుకు శ్రీరామ్, ఐతగోని లోకేష్, పిడిగం వెంకటయ్య, వేంకటం పేట అంజి, పగడాల అంజి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పసునూర్ గ్రామానికి చెందిన చెన్నోజు ఈశ్వరాచారి కుమార్తె చేతికి శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి అమ్మాయి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు సోమవారం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ అబ్బాస్, రాగిఫణి ధనుంజయ చారి, మండల్ మైనార్టీ అధ్యక్షుడు జానీ, వార్డు సభ్యులు చిత్రియాల వెంకన్న, సరోజ సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కార్యకర్తలు మాజీ గ్రామశాఖ నిరంజన్ జింకల చంద్రయ్య, గండికోటరాజు, అంజి, శివ, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగ మండల అధ్యక్షుడు మునికుంట్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడారి సైదులు, తిరుపతయ్య, ఎన్.కళ్యాణ్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి జాతర మహోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి జాతర రథోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నాంపల్లి గ్రామ సర్పంచ్ కుంభం విజయ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3వ తేదీన స్వామివారి కల్యాణం, తలంబ్రాలు మొదలుకొని సోమవారం రథోత్సవం వరకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా కోలాటం నేర్చుకున్న నాంపల్లి, ఉప్పరిగూడెంకు చెందిన మహిళలు ఈ జాతర మహోత్సవంలో కోలాట కళ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బీజేపీ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు గాలెంక గురుపాదం, అల్లంపల్లి ఆనంద్, కోట రఘునందన్, పున్న కోటేశ్వర్, ఏదుళ్ల రాములు, నాంపల్లి హనుమంతు, నాంపల్లి సత్తయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.